CARE
Super Speciality
Dental Hospital
- అత్యంత అధునాతన లేజర్ పరికరంతో చిగుళ్ల వ్యాధికి ప్రత్యేక చికిత్స.
- 7గురు స్పెషలిస్టు డాక్టర్లు కలిగిన ఏకైక సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల.
- రాష్ట్ర ప్రభుత్వ, APSPDCL(విద్యుత్ ఉద్యోగులకు), పెన్షనర్లకు, వారి కుటుంబసభ్యులకు రీయంబర్స్‌మెంట్ సదుపాయం కలదు.
Dr. A. Swaroop Kumar Reddy
Professor in Endodontics
Pogathota, Nellore. Ph: 2303300

Licenced to Post without Prepayment (AP/VJ-16/WPP/2012-13)

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు స్థాపితం: 1930 జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

Longest Living Newspaper in Telugu Journalism

# జనార్ణవం

సంపుటి: 83 • సంచిక: 24 • 14-6-2013 శుక్రవారం • పేజీలు: 16 • విడి ప్రతి: రూ.5/-

Hotel D.S.R Paradise

అయ్యప్పగుడి సెంటర్, నెల్లూరు.
ఫోన్: 2354888, 2308666
సెల్: 8008256888, www.dsrparadise.com

## పార్టీలన్నీ కలిసి ప్రజాస్వామ్యం గొంతు పిసికి చంపుతున్నాయి

# అసెంబ్లీ అభాసుపాలు!

రాష్ట్ర శాసనసభ సమావేశాలు జరుగుతున్న తీరు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తున్నది. మనది ప్రజాస్వామ్య పాలనా వ్యవస్థ. ఈ వ్యవస్థకు ప్రాణాధారం ప్రజలెన్నుకొన్న ప్రతినిధుల సభ. ప్రజలకు సంబంధించిన ప్రతి అంశమూ ఈ సభలో ప్రస్తావనకు రావాలి. చర్చ జరగాలి. శాసనాలు చేయాలి. అందుకోసం రాజ్యాంగ నిర్మాతలు చట్ట సభల నిర్వహణ తీరులో పలు రకాల నిబంధనలు, నియమాలు, సాంప్రదాయాలు, వసతులు కల్పించారు. ప్రశ్నోత్తరాల సమయం, సావధాన తీర్మానం, స్వల్పవ్యవధి ప్రశ్నలు, వాయిదా తీర్మానం వంటి మార్గాలెన్నో వున్నాయి. కానీ మన ప్రజా ప్రతినిధులు వీటన్నిటినీ మట్టి పాలు చేస్తున్నారు.

మొన్న సోమవారం సభ మొదలైంది. నాలుగు రోజులు గడిచిపోయాయి. కానీ నాలుగంటే నాలుగు నిముషాలు కూడా సభ జరగలేదు. ప్రతిరోజూ సభ మొదలు కావడం. ఏదో ఒక రాజకీయ పార్టీ ఏదో ఒక అంశం మీద గొడవ చేయడం, స్పీకర్ పోడియం చుట్టముట్టడం, దానితో సభ వాయిదా వేయడం. మళ్లీ సభ సమావేశం కావడం. మళ్లీ ఎవరో ఒకరు ఏదో ఒక గలభా సృష్టించడం. సభ రేపటికి వాయిదా పడడం ఆనవాయితీగా మారిపోయింది.

శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయం చాలా కీలకమైనది. అందుకోసం ఒక గంట సమయం కేటాయిస్తున్నారు. కానీ గతంలో చాలా సందర్భాలలో అది నాలుగైదు గంటలు కూడా కొనసాగేది. శాసన సభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు తయారు చేయడం అధికారుల బాధ్యతలలో అతి పెద్దది. సభ జరిగే సమయంలో అధికారులందరూ సావధానంగా వుండేవారు. ఎప్పుడే ప్రశ్న, దానికి అనుబంధ ప్రశ్న వస్తుందో అన్న ఆందోళనతో గడిపేవారు. ఎన్నో సార్లు ఈ ప్రశ్నోత్తరాల సమయంలోనే కీలకమైన ప్రభుత్వ విధానాలపై విస్తృత స్థాయి చర్చ జరిగేది. ఎన్నో విషయాలు వెలుగులోకి వచ్చేవి. కానీ గత

కొరవ 14వ పేజీలో

N.B.K.R.
INSTITUTE OF SCIENCE & TECHNOLOGY
ESTD - 1979
(AUTONOMOUS)
Accrediated by NBA (AICTE) and NAAC (UGC) with 'A' Grade
Granted AUTONOMOUS Status by UGC w.e.f. 2013
I B.TECH. ADMISSIONS - 2013
మా కళాశాలలో కన్వీనర్ కౌన్సిలింగ్ ద్వారా లేదా మేనేజ్‌మెంట్ సీటు పొందిన విద్యార్థులకు తమవంతు సామాజిక సేవా భావంతో క్రింది విధంగా ఫీజు నిర్ధారించడమైనది.

| EAMCET ర్యాంకు | ఫీజు |
|---|---|
| 1 - 10000 | రూ. 35,000/- |
| 10001 - 20000 | రూ. 50,000/- |
| 20001 - 30000 | రూ. 70,000/- |

నెల్లూరు/గూడూరు/నాయుడుపేట పట్టణముల నుంచి కాలేజి బస్సు సౌకర్యం కలదు.
వివరాలకు: Dr.C. Raveendra Reddy
Cell No : 94415 72755
Dr.I. Gopal Reddy, Former V.C., JNTU, Chairman
Nedurumalli Ram Kumar, Correspondent
Dr. V. Vijaya Kumar Reddy, Director
Location : Vidyanagar, SPSR Nellore (Dt)
Website : www.nbkrist.org

1st University
యూనివర్శిటీ స్థాపించిన నాటి నుంచి వరుసగా యూనివర్శిటీ ఫస్ట్
2011 పి. త్రివేణి I St B.Sc., లో 97.33% తో యూనివర్సిటీ "ఫస్ట్"
2012లో ఐ.అనూష I St B.Com., లో 92.7% తో యూనివర్సిటీ "ఫస్ట్"
2012లో ఎ.స్వాతి II nd B.Com., లో 92% తో యూనివర్సిటీ "ఫస్ట్"
D.P. Kumar — I CET STATE - 188th RANK
V.Naga Pratyusha — VSU - POCET 1st RANK
అదే ప్రభంజనం కొనసాగిస్తూ... 2013 డిగ్రీ ఫలితాలలో కూడా యూనివర్శిటీ 'ఫస్ట్'
1st UNIVERSITY 96% I. Anusha II B.Com (Comp)
1st UNIVERSITY 97.5% S.Nataraj II B.Sc (MECS)
1st UNIVERSITY 97.5% M. Sowjanya II B.Sc (MECS)
1st UNIVERSITY 98.2% M.Sushma I B.Sc (MSCS)
95%పైగా మార్కులు సాధించిన విద్యార్థులు
97% R.Sarada / I MEcs
97% J.Lavanya / I MScs
96.4% P.Anitha / I MScs
96.4% CH.Keerthi / II MScs
96.2% M.Uma / II MScs
96% R.Sreelakshmi / II MScs
96% P.M.Alikhan / I MScs
96% K.Alekhya / II MPcs
95.5% K.Bharath / II MEcs
95.5% M.Maheswari / II MScs
95.4% P.Sujatha / II MEcs
95.1% M.Supraja / I MScs
95.1% SK.Chandbee / I MScs
95% CH. Sumathi / III MEcs
90% పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 85 మంది
శ్రీ చంద్రారెడ్డి డిగ్రీ కాలేజి
ఫోన్ 2319493, 6531316
(అగ్రగామి విద్యాసంస్థ) నెల్లూరు.
C.చంద్రారెడ్డి, డైరెక్టర్ కోటంరెడ్డి ప్రతాప్‌రెడ్డి, కరస్పాండెంట్

# అద్వానీ కూడానా...?

ఎల్‌కె.అద్వానీ అంటే అందరికీ అభిమానం. ఆయన రాజకీయశైలి నచ్చకపోయినా సరే, అన్ని రాజకీయ పక్షాలూ గౌరవిస్తాయి. అందుకు కారణం అరవై ఏళ్లకు పైబడిన సుదీర్ఘ రాజకీయ జీవితంలో విలువలకు, సిద్ధాంత నిబద్ధతకు కట్టుబడి వుండడం. ప్రతిపక్షంలో వున్నా, ఉప ప్రధానిత్వం వంటి పాలక పక్ష బాధ్యతలు నిర్వహించినా అద్వానీ తీరు పది మంది మెప్పు పొందిందే తప్ప వేలెత్తి చూపే పరిస్థితి తెచ్చుకోలేదు. స్వచ్ఛమైన ప్రజా జీవితం ఆయనది. తాను నమ్మిన సిద్ధాంతాలు, విధానాల విషయంలో రాజీలేని ధోరణికి అద్వానీ పెట్టింది పేరు. ఆయన వయస్సు ఇప్పుడు 86 సంవత్సరాలు. ఇన్నేళ్లపాటు ప్రజల కోసం ప్రజా జీవితం గడిపిన ఆయన, ఈ అపర వయస్సులో పదవి కోసం ప్రాకులాడుతున్నాడన్న అభిప్రాయాన్ని కల్గించుకోవడం చాలా బాధ కల్గిస్తున్నది.

పాత నీరు పోతేనే కొత్త నీరు వస్తుంది. రాజకీయాలలో ఈ సూత్రం వర్తిస్తుంది. నిన్న మొన్నటి వరకు బిజెపికి నాధుడు అద్వానీ అన్నది తిరుగులేని సత్యం. రెండు సీట్ల పార్టీ స్థాయి నుంచి ఎర్రకోట మీద జెండా ఎగురవేసే స్థాయికి బిజెపి చేరుకొన్నదంటే, అందుకు అద్వానీ పడిన శ్రమే కారణం. పెత్తనం వాజ్‌పాయి చేసినా రెక్కల కష్టం మాత్రం అద్వానీదే అన్నది అందరూ అంగీకరించే నిజం. కానీ ఇప్పుడు రోజులు మారాయి. ప్రజల ఆలోచనా రీతులు మారాయి. రాజకీయ పరిస్థితులు మారాయి. అందుకు బిజెపి కూడా మినహాయింపు కాదు. ఆ పార్టీ యావత్తు నరేంద్ర మోడి నామస్మరణ చేస్తున్నది. మోడి మంచివాడా, చెడ్డ వాడా అన్నది వేరే విషయం. మోడి ప్రధాని అభ్యర్థిగా వుంటేనే రేపటి ఎన్నికలలో తమ పార్టీకి విజయావకాశాలన్న ఆశ, ఆకాంక్ష బిజెపిలోని అన్ని స్థాయిల నేతలు, కార్యకర్తల్లో వుంది. గోవాలో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు రాజ్‌నాథ్‌సింగ్‌తో సహా చిన్నా పెద్ద నేతలంతా మోడి నామస్మరణ చేశారు. దాని ఫలితమే బిజెపి ప్రచార సంఘం నేతగా మోడి ఎంపిక. పార్టీలో భీష్మ పితామహుడి స్థానంలో తానొకడిని వున్నానని, ఎన్నో ఏళ్లుగా ప్రధాని పదవి కోసం కలలు కంటున్నానని తన పార్టీ నేతలే విస్మరించడం అద్వానీకి మనోవేదన కల్గించింది. అది సహజం కూడా.

అయితే ఆరున్నర దశాబ్దాల రాజకీయ అనుభవం కల్గిన నేతగా, పార్టీ పెద్దగా ఆయన కొంత సంయమనం పాటించి వుంటే ఎంతో బాగుండేది. కానీ తనకు శాశ్వతంగా పదవి దక్కకుండా పోతున్నదనే అక్కసును దాచుకోలేక పార్టీ పదవులకు రాజీనామా ప్రకటించి సంచలనం సృష్టించాడు. అస్త్రసన్యాసం చేసి వానప్రస్థాశ్రమం వెళ్ల వలసిన వయస్సులో ప్రత్యర్థుల మీద నాగాస్త్రం విసిరా ననుకొన్నాడు. రోజులు మారాయని, వాటితో పాటుగా తన స్థానం కూడా కదలబారిందన్న నిజం గ్రహించలేక పోయాడు. పోనీ రాజీనామా చేసినవాడు అదే పట్టుదల కొనసాగించి వుంటే కొంత గౌరవం నిలిచి వుండేది. కానీ ఆర్‌ఎస్‌ఎస్ సర్ సంచాలక్ నుంచి హెచ్చరిక వంటి విజ్ఞప్తి రాగానే, తోక ముడిచేశాడు.

జమీన్‌రైతు

రాజకీయవాదులందరూ అనుసరించే పద్ధతి ఇదే. కానీ అద్వానీ అంతటి స్థాయిలో ఈ ప్రహసనం నడవడం ప్రజలకు బాధ కల్గించింది. ప్రజా జీవితాన్ని పదవుల కోసం కాక ప్రజల కోసం గడిపే అరుదైన జాతి నేతలు కూడా దిగజారి పోవడం ప్రజాస్వామ్య ప్రియులందరికీ బాధ కల్గించే అంశం. నరేంద్ర మోడి – అద్వానీ పెంచి పోషించిన వాడు కావడం ఇక్కడ గమనించవలసిన అంశం. గుజరాత్ మత మారణకాండకు బాధ్యుడిగా మోడిని పదవి నుంచి తప్పించాలని వాజ్‌పాయి గట్టిగా పట్టుబడితే, అడ్డుకొన్నవాడు అద్వానీ. ఇప్పుడు ఆయన అదే మోడిని ప్రతిఘటించ చూడడం విధి విచిత్రం. అయితే మోడి వల్ల నితీష్‌కుమార్, శరద్ యాదవ్, నవీన్ పట్నాయక్ వంటివారు ఎన్డీఏ వదలి వెళ్లిపోతారని, దాని వల్ల ఎన్డీఏకు అధికారంలోకి వచ్చే అవకాశాలు క్షీణిస్తాయని అద్వానీకి ఆవేదన కల్గి వుండవచ్చు. అయితే దాన్ని వ్యక్తం చేయడానికి ఆయన ఎంచుకొన్న పద్ధతి, తర్వాత విరమించుకొన్న పద్ధతి మాత్రం ఆయన స్థాయిని తగ్గించి వేశాయన్నది నిజం.

## జనవాక్కు

### తెల్లకార్డు భాగోతం

రాష్ట్రంలో తెల్లకార్డుల సంఖ్య 10కోట్లు. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్ర జనాభా 8.50కోట్లు. అంటే రాష్ట్రంలో 10కోట్ల మంది దారిద్ర్యరేఖకు దిగువనున్నారని అర్థం. దీనిలో అర్హులు, అనర్హులు కలసియున్నారు. వారిలో అనర్హులు ఎవరంటే కొన్ని ఎకరాల పొలాలు గలవారు, భవంతులున్నవారు, కార్లు, బైక్‌లున్నవారున్నారు. అనర్హులందరూ ఏదో ఒక రీతిన తెల్లకార్డులు సంపాదించుకొన్నారు. దురదృష్టవశాత్తు కుటుంబ వివరాలలో సాంఘికస్థాయి వివరాల అడగనందున, కేవలం వార్షిక ఆదాయం మాత్రమే తీసుకొని కార్డులు జారీ చేసినందున చాలామంది తెల్లకార్డులు పొందారు. రాష్ట్రప్రభుత్వ ఉద్యోగం చేస్తూ 20వేల నుంచి 50వేల రూపాయల వరకు జీతం తీసుకొంటున్న వారికి సైతం తెల్లకార్డులున్నాయి. తెల్లకార్డులు గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లోనే అధికంగా ఉన్నాయి. తెల్లకార్డుకు ఆరోగ్యశ్రీ పథకాన్ని లింకు చేయడం వల్ల వీటి కోసం ఎగబడుతున్నారు. తెల్లకార్డుకు ఆరోగ్యశ్రీకు లింకు తీసేస్తే బాగుంటుంది.

*ఆలూరి ఆత్మానందం* నెల్లూరు

### అనసూయ మారాలి!

ఈ టీవీలో గురువారం రాత్రి ప్రసారమయ్యే జబర్దస్త్, జీటీవిలో అదే రోజు రాత్రి ప్రసారమయ్యే బిందాస్ కార్యక్రమాలకు అనసూయ అనే యువతి యాంకరింగ్ చేస్తుంది. జీ టీవీలో రెండువారాల క్రితం ప్రసారమైన ప్రత్యేక కార్యక్రమం ఒకరికి ఒకరు కూడా అనసూయనే యాంకరింగ్ చేసింది. ఈ కార్యక్రమాలన్నీ ఎంతగానో అలరిస్తున్నా అససూయ వస్త్రధారణ మాత్రం ఆలోచింపజేస్తుంది. అర్ధనగ్న వస్త్రాలలో ఆమె కనపడుతున్న తీరు తెలుగు సంస్కృతీ సంప్రదాయాలను విఘాత పరుస్తున్నాయి. తెలుగు ఛానళ్ల నిర్వాహకులు అనసూయను మంచి వస్త్రధారణలో యాంకర్‌గా వాడుకోమని మనవి.

*సోలా జానకీదేవీ* నెల్లూరు

### ఇది మ్యాచ్ ఫిక్సింగ్‌నే!

మే 26వతేది జరిగిన ఐపిఎల్ ఫైనల్స్ మ్యాచ్‌లో బ్రహ్మాండంగా ఆడే చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ముంబాయి జట్టు చేతిలో ఓడిపోయిందంటే చూసిన వారికి ఇదేదో మ్యాచ్ ఫిక్సింగ్‌లా తోచింది. చెన్నై సూపర్ కింగ్ జట్టులోని పెద్ద ఆటగాళ్లు చాలా చీప్‌గా ఔటవ్వడం విచిత్రంగా ఉంది. ఓ వైపు ఐపిఎల్‌లో మ్యాచ్ ఫిక్సింగుపై విచారణ జరుగుతున్నప్పుడు ఇలా ఆడడం వల్ల ప్రజల్లో నమ్మకం పోతున్నది. క్రికెట్ అభిమానుల ఆవేదన ఈ జట్లను స్పాన్సర్ చేస్తున్న కంపెనీలు, సినిమా వాళ్లు ఖాతరు చేయడం లేదు. ఉత్తరోత్రా ఇలానే కొనసాగితే ఐపిఎల్ నామరూపాలు లేకుండా పోతుంది.

కె.హరినాధరావు చెన్నై

కొరవ 14వ పేజీలో

## 70 ఏళ్ల క్రితం ఈవారం

**18-6-1943**
**పేజీలు : 4 వెల: అణా**

### త్యాగశీలికి కష్టం!

తూములూరి అనంత పద్మనాభయ్య గారు చావు బ్రతుకుల్లో ఉన్నాడు. వదాన్యశేఖరులు చేయిచ్చి లేవదీయండి. వీరిని గూర్చి ఎరుగని వారు ఈ నెల్లూరు జిల్లాలోగానీ, ఆంధ్ర రాష్ట్రమునందు మరెచ్చటగానీ ఎవరును ఉండరు. నెల్లూరు టవున్‌లోని వీరి సేవ, సకల పత్రికలను వేకువన 5 గంటల లోపల ఎప్పుడు చదువునో, చదివి సర్వ విషయముల సారాంశమును ముఖ్యముగా ప్రభుత్వ లోపములను కాంగ్రెస్ బలమును వివరించి గోడమీద ఉదయము లోపల సకల జనులు చదువుకొనుటకు వీలు కలుగునట్లు వ్రాసి యుంచెడివారు. వీరు ప్రారంభించిన ఈ విధమైన ప్రచారము ఇప్పటికీ తిప్పరాజు సత్రం వద్ద జరుగు చూనే యున్నది.

### జబ్బు

వీరి దేహమునందు జబ్బు కలిగి నరములలో ఏదో చెప్పలేని ఒక బాధ వలన 4, 5 సంవత్సరములుగా వెలుపలి సంచారము లేక తన బసయందే ఇంటికి వాకిట తిరుగుటను మించి ఏ పని చేయలేక యుండిరి. వీరు తమ యావదాస్తిని, మంచి వేతనమునిచ్చుచుండిన సర్కారు ఉద్యోగమును దేశసేవా తత్పరులై ఇష్టముతో కోలుపోయిరి.

### నేటి స్థితి

మరి ప్రకృతము వీరికి జబ్బు జాస్తి చేసినది. 15, 20 దినములుగా పూర్తిగా శక్తి తగ్గి పోవుచు వచ్చినది. బలహీనత ఎక్కువ కాజొచ్చినది. అన్ని సంవత్సరముల కాలములోను తన జబ్బునకు తృప్తికరమైన చికిత్స చేసుకొనుటకు ద్రవ్య వసతి లేక ఒకరిని ఆశ్రయించి చేసికొనుట కిచ్చగించు ప్రకృతిగాక పోవుట వలన ఊరక అట్లట్లుగా జరిపి వేసిరి.

## 50 ఏళ్ల క్రితం ఈవారం

**14-6-1963**
**పేజీలు: 12 వెల: 0-20 న.పై**

### మద్రాసు వీడిపోయిన నాగేశ్వరరావు!

ఆంధ్రుల అనుంగు హీరో అక్కినేని నాగేశ్వరరావు మద్రాసు నగరాన్ని వదలి హైదరాబాద్‌కు మే 29వ తేదీన వెళ్లిపోయారు.

ఆ రోజు మధ్యాహ్నం ఆయనను చూడటానికి వారి ఇంటికి వెళ్లాను. ఇల్లంతా ఖాళీగా వుంది. కొన్ని సామానులు తరలించబడ్డాయి. మరికొన్ని పేక్‌చేసి ఉన్నాయి. మామూలుగా శతదినోత్సవ సందర్భాలలో ఆయనకివ్వబడిన సన్మానపత్రాలు కాకుండా సివిక్ రిసెప్షన్స్‌లోనూ ఇతర చోట్ల ఇవ్వబడిన సన్మానపత్రాలన్నింటినీ ఫోటోలు తీయించి నెగిటివ్స్‌లో దాచిపెట్టారు. దీనికి ఫోటోగ్రఫీలో ప్రత్యేకమైన నేర్పు అవసరం. దాదాపు అయిదు వేల రూపాయల ఖర్చుతో ఆ సన్మాన పత్రాల ఫిలింను ఆయన భద్రపరిచారు. ఈ ఫిలిం అరవై సంవత్సరాల వరకు చెడిపోకుండా ఉంటుంది.

దాదాపు 19 సంవత్సరాలు మద్రాసులో గడిపి, మద్రాసు నగరంతోనూ ఇక్కడి ఫిలిం పరిశ్రమతోనూ మమేకంగా ఉన్న నాగేశ్వరరావు ఈ నగరాన్ని వదలి హైదరాబాద్‌లో స్థిరనివాసం ఏర్పర్చుకోటానికి వెళ్లిపోయారు.

ఆ రోజు రాత్రి కలకత్తా మెయిల్లో బయలుదేరి విజయవాడలో దిగి, అక్కడి నుంచి కారులో హైదరాబాద్‌కు వెళ్లారు. మద్రాస్ సెంట్రల్ స్టేషనుకు ఆయనకు వీడ్కోలు యివ్వడానికి అభిమానులెంతో మంది వచ్చారు. వచ్చిన వారందరి నేత్రాలు సజలపూరితాలైనాయ్.

–శారద

# నెల్లూరు ముచ్చట్లు

## పిసిసి ఉపాధ్యక్షునిగా మాదాసు గంగాధరం!

మాజీ శాసనమండలి సభ్యుడు మాదాసు గంగాధరం రెండవసారి పిసిసి ఉపాధ్యక్షునిగా నియమింప బడ్డాడు. 9వ తేది పిసిసి అధ్యక్షుడు బొత్సా సత్యనారాయణ ప్రకటించిన కార్యవర్గ జాబితాలో మన జిల్లా నుంచి గంగాధరంకే చోటు దక్కింది. జిల్లాలో విలక్షణ రాజకీయవాదిగా గంగాధరంకు పేరుంది. ఈయన స్వగ్రామం కలువాయి మండలంలోని కుల్లూరు. గతంలో పోలీసు గృహ నిర్మాణ సంస్థ చైర్మన్‌గా కూడా గంగాధరం పనిచేశారు.

## ట్రంకురోడ్డులో పెరిగిన ఇడ్లీ ధరలు!

నెల్లూరు ట్రంకురోడ్డులో ఇడ్లీ ధరలు బాగా పెరిగిపోయాయి. పెద్ద హోటళ్లు వెంకట రమణ, కోమల విలాస్‌లలో రెండు సాంబార్ ఇడ్లీలు 22 రూపాయలుగా అమ్ముతున్నారు. సాంబారు లేకుండా ఇడ్లీ ఒకటి తొమ్మిది రూపాయలకు అమ్ముతున్నారు. ట్రంకు రోడ్డులోని చిన్నచితకా టిఫిన్ స్టాల్స్‌లో రెండు ఇడ్లీలు 15 రూపాయల ధర పలుకుతున్నాయి. ఇదే ధర పొదల కూరురోడ్డులోని పద్మావతి సెంటర్‌లో ఉండడం కాస్త విచిత్రమనిపిస్తుంది. దోశెలు, పూరీల రేటు సంగతి చెప్పనే బనిలేదు. మాగుంట లేఅవుట్‌లో కొత్తగా పెట్టిన హోటళ్లలో టిఫిన్ తినే బదులు కోమల విలాస్‌లో కడుపునిండా భోజనం చేయవచ్చు. హోటళ్లలో తినుబండారాల రేట్లను నియంత్రించండి జెసిగారు!

## కేక పుట్టిస్తున్న కోడి మాంసం ధర

కోడి మాంసం ధర గతంలో ఎప్పుడూ లేనట్లుగా అమాంతంగా 220 రూపాయలకు 9వ తేది నెల్లూరు మార్కెట్‌లో అమ్మారు. గత మాసంలో 150 రూపాయల వరకు అమ్మిన కోడి మాంసం ఒక్కసారిగా ఈ మాసంలో కిలోకు 70 రూపాయలు పెరిగిపోయింది. స్కిన్ లెస్ కోడి మాంసం కిలో 220 రూపాయలు అమ్ముతుండగా, స్కిన్‌తో ఉండే కోడి మాంసం రికార్డు ధర 190 రూపాయలకు చేరుకొంది. ఈ మధ్య వరకు డజను 38 రూపాయల వరకు దొరికిన కోడిగుడ్లు సైతం పది రూపాయలు పెరిగిపోయాయి.

అదృష్టవశాత్తూ నెల్లూరులో మటన్ అమ్మే కసాయిలు ధర పెంచలేదు. కిలో 420 రూపాయల ధర వద్దే గత ఆరు నెలలుగా మటన్ ఇబ్బంది లేకుండా దొరుకుతుంది.

## వివేకా విసుర్లు!

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి మరోసారి స్వరం పెంచారు. వైఎస్ఆర్ కాంగ్రెస్‌పై 8వ తేది ఎసి సెంటర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో విరుచుకపడ్డారు. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వల్ల తమ కుటుంబానికి రాజకీయంగా, ఆర్థికంగా ఒరిగిందేమీ లేదన్నారు. రాజశేఖర్‌రెడ్డి పిసిసి అధ్యక్షునిగా ఉన్నప్పుడు నెల్లూరు, రాపూరు ప్రాంతాల్లో ఆయన బహిరంగ సభలు ఏర్పాటు చేయను తమ కుటుంబం ఎంతగానో ఖర్చు చేసిందన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తండ్రి రాజారెడ్డి పులివెందులలో కోడి పందాలు వేసుకునే రోజుల్లో ఆనం కుటుంబం నుంచి ముగ్గురు వ్యక్తులు రాష్ట్ర మంత్రులుగా పనిచేసి ఉన్నారన్నారు. సిబిఐ కోర్టుకు వెళ్లి జగన్‌ను కౌగిలించుకొని కన్నీరు పెట్టిన విజయమ్మ వారి వల్ల జైలుపాలైన ఐఎఎస్ అధికారులు, మంత్రులను పరామర్శించక పోవడం దారుణమన్నారు.

## భార్యల ఆస్తులతో బతుకీడుస్తున్నాం!

రాజకీయాల్లో తామేమీ సంపాదించలేదని రూరల్ ఎమ్మెల్యే వివేకానంద రెడ్డి చెప్పుకొచ్చారు. తనతోపాటు తన సోదరుడు కూడా భార్యలు తెచ్చిన ఆస్తులతో బతుకీడుస్తున్నామన్నారు. తమ కుటుంబంలో సోదరుల మధ్య విభేదాలు లేవన్నారు. ఇటీవల ఓ దిన పత్రికలో ఆనం విజయకుమార్‌రెడ్డి తెలుగుదేశం పార్టీవైపు తొంగి చూస్తున్నట్లు వార్తలొచ్చాయి. కానీ 8వ తేది వివేకానంద రెడ్డి ఎసి సెంటర్‌లో నిర్వహించిన సమావేశానికి విజయకుమార్‌రెడ్డి సైతం హాజరై తాను అగ్రజునితోనే ఉన్నానని చాటి చెప్పాడు.

కొరవ 14వ పేజీలో



జొన్నవాడలో కామాక్షమ్మ రథోత్సవం సందర్భంగా అన్నదానం చేస్తున్న జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పందిళ్లపల్లి అరుణమ్మ. ప్రక్కన బుచ్చి ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, పట్టాభిరామిరెడ్డి.


**జమీన్‌రైతు**

**ప్రకటనల ధరలో మార్పు**

**న్యూస్‌ప్రింట్, యితర ప్రింటింగ్ ఖర్చులు ఎంతగానో పెరిగిన దృష్ట్యా, జమీన్‌రైతు ప్రకటనల ధరలను పెంచక తప్పడం లేదు. జూలై 5తేది సంచిక నుంచి జమీన్‌రైతు ప్రకటనల ధరలు ఈ క్రింది విధంగా వుంటాయి.**

| | | | |
|---|---|---|---|
| చదరపు సెంటీ మీటరు | : | రు 40.00లు | |
| | | కలర్ | బ్లాక్ అండ్ వైట్ |
| మొదటి పేజీ | : | 100% అదనం | 75% అదనం |
| వెనుక పేజీ | : | 75% అదనం | 50% అదనం |
| లోపలి పేజీలు | : | 50% అదనం | - |

పాఠకులు, ప్రకటనకర్తలు ఈ మార్పులను గుర్తించి, యధా ప్రకారం తమ ఆదరణ కొనసాగిస్తారని ఆశిస్తున్నాము.

-మేనేజర్

వజ్రం - బంగారం - వెండి ఫ్యాక్టరీ అవుట్‌లెట్
BIS 916 హాల్‌మార్క్ బంగారు ఆభరణములపై*
తరుగు 6% నుండి - కూలి లేదు.
వెండి వస్తువులపై*
తరుగులేదు - కూలిలేదు.
డైమండ్స్‌పై 10% తగ్గింపు*
*T&C Apply
గోల్డ్ ప్యాలెస్
ఆచారివీధి, హోటల్ శివం ఎదురుగా, జిల్లా పరిషత్ ఆఫీస్ సెంటర్, నెల్లూరు.
ఫోన్: 2331133, 2327611

సిల్వర్ ఫ్యాక్టరీ అవుట్‌లెట్
925 STERLING SILVER* EXPORT QUALITY
వెండి వస్తువులపై*
తరుగు లేదు, కూలి లేదు.
*T&C Apply
సిల్వర్ ప్లాజా
EXCLUSIVE SILVER SHOW ROOM
(A Unit of Gold Palace)
ఆచారివీధి, హోటల్ శివం ఎదురుగా, జిల్లా పరిషత్ ఆఫీస్ సెంటర్, నెల్లూరు.
ఫోన్: 2331132, 2331121

విజయ లేబొరేటరి ★థైరోకేర్ (ACC) - నెల్లూరు ★ఒబీసిటీ క్లినిక్ - 2000
ధన్వంతరి ఆరోగ్య ధామం ★పతంజలి యోగాలయం ★ గాంధీజీ ప్రకృతి ఆశ్రమం



మా 'విజయ లేబొరేటరి' 28వ వార్షికోత్సవం (జూన్ 16, 1985 -2013) సందర్భంగా రోగనిర్ధారణ పరీక్షలపై 20% , అధిక బరువు & లావు తగ్గింపుకై 20- 50% డిస్కౌంటు ఇవ్వబడును. స్థూలకాయులకు ఉచితంగా కౌన్సిలింగ్ చేయబడును. ఈ సదవకాశం జూన్ 30 వరకు.

లభ్యమగు సేవలు (Services Offered) : లేబొరేటరి మెడిసిన్ : క్లినికల్ పాథాలజి, బయోకెమికల్, థైరాయిడ్ & హార్మోనల్ పరీక్షలు, బయాప్సీ, సైటాలజి, FNAC, Pap Smear, సిరాలజి, కల్చర్, జెనిటిక్, HIV& AIDS పరీక్షలు, లైఫ్‌ఇన్సూరెన్స్ పరీక్షలు, మాస్టర్ హెల్త్ చెకప్, వెల్ వుమన్ చెకప్ మొ॥ పరీక్షలు చేయబడును.
వసతులు : ఫిజియోథెరఫి, జిమ్నాసియం, ఆరోగ్యయోగాలయం. ఈస్థటిక్ మెడిసిన్ : అధిక బరువు & లావు తగ్గింపు, షుగరు, బి.పి, కొలెస్ట్రాల్, గుండెజబ్బులు, స్థూలకాయం, కీళ్ల నొప్పలు, సయాటికా, సంతానలేమి, జీర్ణ వ్యాధులు, ఋతు సమస్యలు మొదలైన వాటికి ఆయుర్వేద, యోగ, నేచర్ క్యూర్ ద్వారా పరిష్కార మార్గాలు. డైట్, ఎక్సర్‌సైజ్ & యోగా థెరపి ద్వారా వ్యాధుల నయం, ధ్యానం, ప్రాణాయామం, యోగాలో శిక్షణ.ఆరోగ్య & వ్యాయామ విద్యల గురించి శిక్షణ తరగతులు నిర్వహించబడును.

మా అభివృద్ధికి కారకులైన అందరికి మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు.

డా॥ యం. పెంచలరెడ్డి, యండి, డిసిపి., రోగనిర్ధారణశాస్త్రవేత్త, స్థూలకాయం వైద్య నిపుణులు ఆరోగ్య యోగ నిపుణులు, హెల్త్ & ఫిట్‌నెస్ ట్రైనర్.

డా॥ యం. హరికృష్ణారెడ్డి - శ్రీమతి లక్ష్మీమల్లిక యం.బి.బి.యస్., (డి.యన్.బి.,) ప్లాస్టిక్ & కాస్మాటిక్ సర్జన్

డా॥ యం. విజయలక్ష్మి (యం.డి.,) రోగనిర్ధారణ శాస్త్రవేత్త, యోగా థెరపిస్ట్ ఫిట్‌నెస్ & వెయిట్‌లాస్ ట్రైనర్

డా॥ యం. రాజశేఖర్‌రెడ్డి యం.బి.బి.యస్., (డి.యన్.బి) చిన్నపిల్లల వైద్య నిపుణులు

శ్రీమతి యం. అరుణ, మేనేజింగ్ డైరెక్టర్ పోషకాహార నిపుణులు, లేడీ ఫిట్‌నెస్ ట్రైనర్

వివరములకు సంప్రదించవలసిన చిరునామా : 16-5-60, ఇందిరాభవన్‌రోడ్డు, సురభిరామయ్యవీధి, నెల్లూరు - 524 001. ఆం.ప్ర. ఫోన్ : 0861-2324405, సెల్ : 9866534908, ఇ-మెయిల్ : obesityclinic2000@yahoo.co.in



కొద్దిపాటి వర్షానికే ట్రంకురోడ్డులో ఏరులా ప్రవహిస్తున్న వర్షపు నీరు.

# తారెత్తించిన ఉరుములు మెరుపులు!

● భయపడిపోయిన నెల్లూరీయులు

ప్రకృతి ప్రకోపిస్తే మానవుడు పిపీలికమని 7వ తేదీ రాత్రి నెల్లూరు నగరంలో కురిసిన జోరువానకు తోడైన ఉరుములు, మెరుపులు చాటిచెప్పాయి. రెండు నెలలుగా ఎండలతో విసిగి వేసారిపోయిన జనాలకు శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షం ఎంతగానో సేద తీర్చింది. రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో కాస్త ఉక్కపోత మొదలయ్యింది. 10.30 నుంచి గాలుల మధ్య మొదలైన వర్షం తీవ్రరూపం దాల్చింది. గంటపాటు వర్షం దంచి కొట్టింది. భారీ వర్షాలు నెల్లూరీయులకు అలవాటే. కానీ గంటన్నరపాటు ఉరుములు, మెరుపులు మహోగ్రంగా తమ ప్రతాపం చూపాయి. ఇళ్లు, అపార్టుమెంట్ల మీద పడిపోతున్నట్లుగా భీకర శబ్దాలు రావడంతో జనం బెంబేలెత్తిపోయారు. విద్యుత్ సరఫరా ఆగిపోవడం, గాలివానా హోరు మధ్య చెవులు బద్దలయ్యేలా ప్రక్కనే పిడుగులు పడిపోయిన భావనకు జనం లోనయ్యారు. కొందరైతే నెల్లూరుకు ఇదే చివరి రోజన్న నిర్ణయానికి వచ్చారు. రుతుపవనాలు రావడం వల్ల గతంలోనూ తొలకరి జల్లులు పడ్డాయి. కానీ వాతావరణంలో వచ్చిన మార్పులు తారెత్తించి పారేస్తున్నాయి. ఏదిఏమైనా ప్రకృతిలో చోటుచేసుకొంటున్న మార్పులు మానవుడికి భయోత్పాతాన్ని కలిగిస్తున్నా అతనిలో మాత్రం ప్రకృతిని రక్షించాలన్న మార్పు రాకపోవడం బాధాకరం.

● బెజవాడ గోపాలరెడ్డి

# మహిళా కళాశాల విజయకేతనం!



ఉత్తీర్ణులైన విద్యార్థినులతో కరస్పాండెంట్ జెవిరెడ్డి, కాలేజీలోని ఉపాధ్యాయులు.

విక్రమ సింహపురి యూనివర్శిటీ విడుదల చేసిన డిగ్రీ ఫలితాల్లో నెల్లూరులోని బెజవాడ గోపాలరెడ్డి మహిళా కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనపరిచినట్లు కళాశాల కరస్పాండెంట్ జెవిరెడ్డి చెప్పారు. డిగ్రీ పరీక్షలకు 96 మంది విద్యార్థులు హాజరుకాగా 86 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 90 శాతం ఫలితాలు సాధించారు. తృతీయ సంవత్సరం డిగ్రీ పరీక్షలకు 33 మంది హాజరుకాగా 30 మంది ఉత్తీర్ణులై 91 శాతం ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 30 మంది విద్యార్థులు హాజరుకాగా 25 మంది ఉత్తీర్ణులై 83 శాతం ఫలితాలు, మొదటి సంవత్సరం పరీక్షలకు 33 మంది హాజరుకాగా 31 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 94 శాతం ఫలితాలు సాధించినట్లు చెప్పారు. 18 మంది విద్యార్థులు గణితంలో నూటికి నూరు మార్కులు, స్టాటిస్టిక్స్‌లో ఇద్దరు విద్యార్థులు నూటికి నూరు మార్కులు సాధించారని తెలిపారు. మహాత్మా గాంధీ స్ఫూర్తి, ఆశయాలతో ఏర్పాటైన తమ సంస్థలో భద్రత, మంచి విద్యాబోధనతోపాటు విలువలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. అనుభవజ్ఞులైన మహిళా అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లితండ్రుల ప్రోత్సాహాలతో ఈ విజయం సాధ్యమైనందన్నారు జెవిరెడ్డి.

● కార్పొరేషన్ కమిషనర్‌ను

# చెడగొట్టే యత్నంలో సిబ్బంది!


**ఆదాయవనరుల ఆశచూపారట**



తాను చెడిన కోతి వనమెల్లా చెడి చిందన్నట్లుగా తయారయ్యారు నెల్లూరు కార్పొరేషన్ సిబ్బంది. అవినీతి అక్రమాలకు పేరుగాంచిన ఈ సిబ్బంది కొత్తగా కార్పొరేషన్ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్న జాన్‌శ్యాంసన్‌ను కలసి ఇక్కడ చూసీ చూడనట్లు డ్యూటీచేస్తే ఒనకూడే ప్రయోజనాలను వివరించారట. రాష్ట్రంలో ఎక్కడాలేనట్లు ఇక్కడ పనిచేసే కమిషనర్లకు ఇంటి అద్దె, పాలు మొదలు నిత్యావసర సరుకులు, కూరగాయలు, చికెన్, మటన్, చేపలు, గ్యాస్ మొదలు కరెంటు బిల్లుల వంటి 33 వసతుల ఖర్చులు భరించేవారు కోకొల్లలుగా ఉన్నారని చెప్పారట. పాత కమిషనర్లు ప్రతి పనికి ఒక రేటుగా నిర్ణయించి ఉన్నందున ఆ ఫైళ్లపై సంతకం పెట్టిన వెంటనే ఆ మామూళ్లు ఏ రూపంలో అందాలో ఆ రూపంలో అందుతాయని చెప్పారట. పాత కమిషనర్ డాక్టర్ టిఎస్ ఆర్ ఆంజనేయులు చెక్కులపై సంతకాలు పెట్టను ఒక శాతం నుండి పది శాతం వరకు మామూళ్లు వసూలు చేసే వారని చెప్పారట. ఆ బాట సాగుతూ పొద్దు పుచ్చడం కోసం తూకమాలిష్ తనిఖీలు చేయమన్నారట. అన్నీ విన్న కమిషనర్ కార్పొరేషన్ విద్యుత్ శాఖకు చెల్లించాల్సిన 4 కోట్ల రూపాయల బిల్లులు, గ్రంథాలయ పన్నుగా గ్రంథాలయ శాఖకు చెల్లించాల్సిన 50 లక్షలు, కోట్ల రూపాయలలో వున్న కాంట్రాక్టర్ల బిల్లుల బకాయి, పాత కమిషనర్ జారీచేసి వున్న కోట్ల రూపాయల చెక్కుల విషయాన్ని ప్రస్తావించారట. నెల్లూరు కార్పొరేషన్‌లో వాతావరణమే వేరుగా ఉందే అని ఆయన తన సన్నిహితులతో ప్రస్తావించినట్లు తెలిసింది. ఇక్కడి వ్యవహారాలన్నీ అవపోసన పట్టిన కమిషనర్ జాన్‌శ్యాంసన్ ఏ రీతిన నడుస్తానన్నది కొద్ది రోజుల్లోనే తెలిసిపోతుంది.

# రవీంద్ర భారతి విద్యార్థుల ఘనత!

**నాసా పోటీల్లో ఐదు బహుమతులు**



నాసాకు ఎంపికైన విద్యార్థులతో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం.

నెల్లూరు ఫత్తేఖాన్‌పేటలోని రవీంద్రభారతి స్కూల్ విద్యార్థులు మరొకసారి తమకుతామే సాటి అని నిరూపించి గెలుపు చరిత్రను తిరగ వ్రాశారు. ఈ మధ్య ప్రకటించిన నాసా – ఎయిమ్స్ స్పేస్ శాటిలైట్ డిజైన్ కాంటెస్ట్ – 2013 ఫలితాల్లో మొత్తంమీద ఐదు బహుమతుల్ని చేజిక్కించుకొన్నారు. పాఠశాలస్థాయి విద్యార్థులకు అమెరికాలోని నాసా ప్రతి సంవత్సరం స్పేస్ శాటిలైట్ కాంటెస్ట్ నిర్వహిస్తుంది. దీనిలో ప్రపంచవ్యాప్తంగా వేల స్కూళ్ల విద్యార్థులు పాల్గొన్నా రవీంద్రభారతి విద్యార్థులు రూపొందించిన ఆరు ప్రాజెక్టులను ఉత్తమమైనవిగా నాసా ఎంపిక చేసింది. ఇందులో ఫత్తేఖాన్‌పేట విద్యార్థి బివి అభిషేక్ రూపొందించిన నమూనా రెండవ బహుమతి లభించింది. అంతర్జాతీయ స్థాయిలో తమ మేధాశక్తి చాటిన విద్యార్థులను విద్యాసంస్థల ఛైర్మన్ మణి అభినందించారు. సంస్థ జోనల్ ఇన్‌ఛార్జ్ పి.నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులను మార్కులు సాధించే యంత్రాలుగా మార్చడం తమ నైజం కాదన్నారు. విద్యార్థులలో వివిధ నైపుణ్యాలను పెంపొందించడం కోసం తమ పాఠశాలలోని అధ్యాపకులు నిరంతరం కృషి చేస్తారన్నారు. విద్యాసంస్థల డీన్ పి.శైలజ, ఫత్తేఖాన్‌పేట బ్రాంచ్ ప్రిన్సిపాల్ సి.హెచ్.శ్రీధర్, ఐఐటి ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వార్డుల పునర్విభజన సరిలేదు!

**మాదాల వెంకటేశ్వర్లు ఆరోపణ**



నెల్లూరు కార్పొరేషన్ అధికారులు చేసిన వార్డుల పునర్విభజన ప్రక్రియ సరిగాలేదని మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు అభిప్రాయ పడ్డారు. వార్డుల పునర్విభజన నోటిఫికేషన్‌ను ఇంగ్లీషులో ప్రచురించడం సరికాదన్నారు. పునర్విభజనలో క్లాక్‌వైజ్ చేసే నిబంధనలు సరిగా అమలు చేయలేదని 1వ వార్డు ప్రారంభమైన ప్రాంతం చివరి వార్డు అయిన 54వ వార్డుకు తూర్పు హద్దుగా ఉండాలన్నారు. కానీ ప్రస్తుతం తయారుచేసిన పునర్విభజన ప్రతిపాదనలో 1వ వార్డుని మూడవ వార్డుకు తూర్పు హద్దుగా చూపారన్నారు. నవలాకులతోట పంచాయితీ ప్రస్తుతం రెండు వార్డులుగా విభజించారని, అలా కాకుండా జాతీయ రహదారి ఎన్‌హెచ్-5 పడమర పెన్నానది, ఉత్తరం జాఫర్‌సాహెబ్ కాలువలు దక్షిణం హద్దుగా నవలాకులతోట పంచాయితీ సరిహద్దుని తూర్పు వైపు హద్దుగా చూపి దస్తగిరినగర్‌తో కలిపి ఒక వార్డుగా చేస్తే బాగుంటుందన్నారు. 4వ వార్డుకు తూర్పువైపు హద్దుగా పాత రెండవ వార్డు యొక్క తూర్పు హద్దు ఖరారుచేసి శ్రీనివాసనగర్‌ను 5వ వార్డులో చేర్చాలన్నారు. 18వ వార్డుకు పడమర సర్వేపల్లి కాలువను హద్దుగా చూపి దక్షిణపు సరిహద్దుగా పాత మునిసిపల్ కార్పొరేషన్ హద్దులనే చూపాలన్నారు. ఈ వివరాలను హైదరాబాద్‌లోని డైరక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు మాదాల వెంకటేశ్వర్లు తెలియజేశారు.

# క్యాన్సర్ హాస్పిటల్‌కు భూరి విరాళం!

● భగవాన్ మహావీర్ జైన్ ట్రస్ట్ వదాన్యత



నెల్లూరు పొదలకూరురోడ్డులో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నేతృత్వంలో నడుస్తున్న క్యాన్సర్ ఆసుపత్రిలో సర్జికల్, ఔట్ పేషంట్ల బ్లాకుల నిర్మాణానికి భగవాన్ మహావీర్ జైన్ చారిటబుల్ ట్రస్ట్ ఐదు లక్షల రూపాయల విరాళాన్ని అందించింది. ఆసుపత్రిలో విశాలమైన ఔట్ పెషెంట్ విభాగం, 12 పడకలు, 4 కన్సల్టెన్సీ రూములు, ఐసియూ మరియు రెండు అధునాతన ఆపరేషన్ థియేటర్లతో భగవాన్ మహావీర్ జైన్ బ్లాక్‌ను క్యాన్సర్ ఆసుపత్రిలో కడుతున్నారు. త్వరలో ఈ బ్లాక్‌ను ప్రజలకు అంకితం చేస్తామని క్యాన్సర్ హాస్పిటల్ కన్వీనర్ తుంగా శివ ప్రసాద్‌రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో వినోద్‌జైన్, మోహన్ లాల్ జైన్, చంపాలాల్‌జైన్, వినోద్‌జైన్, శ్రీగర్‌వర్ధన్ జైన్ పాల్గొన్నారు.

# ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జన్మదినోత్సవం!

నెల్లూరీయుడు, గంధర్వ గాయకుడు పద్మశ్రీ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 68వ జన్మదినోత్సవ వేడుకలు 4వ తేది సుబేదారుపేటలోని నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో 4వ తేది కేతా అంకులు మెమోరియల్ ట్రస్ట్ నేతృత్వంలో జరిగాయి. అక్షర కవి బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సంగీత దర్శకుడు ఎస్పీ కోదండపాణి ప్రోత్సాహంతో నటుడు పద్మనాభం సినిమా శ్రీశ్రీశ్రీ మర్యాదరామన్నలో తొలిసారిగా గాయకుడిగా పరిచయమై ఇప్పటికి 50వేల పాటలు పాడాడు. వీటిలో అద్భుతమైన పాటలు వేల సంఖ్యలో వున్నాయి. కొన్ని చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించాడు. ఈటీవీలో ప్రసారమయ్యే 'పాడుతా తీయగా' కార్యక్రమం ద్వారా వందల మంది గాయకులను వెలికి తీసిన ఘనత ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంకు దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

# యువత పుచ్చలపల్లి బాట నడవాలి!

● విడవలూరులో జక్కావెంకయ్య



యువకులు ప్రముఖ కమ్యూనిస్టు నేత పుచ్చల పల్లి సుందరయ్యను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని సిపిఎం సీనియర్ నేత జక్కా వెంకయ్య సూచించారు. విడవలూరు మండలం ముదివర్తి గ్రామంలోని షాదీమంజిల్‌లో ఇటీవల డివైఎఫ్ఐ శిక్షణా తరగతులు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సుందరయ్యలాంటి నేతలు చూపిన బాటలో నడవాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకులోనై దారి తప్పుతున్నారని, సమాజానికి చేటు తెస్తున్నారన్నారు. దురలవాట్లను తొలగించడంలో డివైఎఫ్ఐ తగినవిధంగా ఉద్యమించాలన్నారు. ప్రజా సమస్యలపై పోరాడాల్సిన ఆవశ్యకత యువతపై వుందని, అలాంటి యువతను జాగృతం చేయడంలో డివైఎఫ్ఐ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మాజీ కార్యదర్శి మోహన్‌రావు సూచించారు. అవినీతికి, విదేశీ సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సిపిఎం విడవలూరు మండల కన్వీనర్ గోపాల్, డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు ముత్యాల సుబ్రహ్మణ్యం, టివివి ప్రసాద్, జంపాని సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## తీరప్రాంత భద్రతపై సదస్సు!

### మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి

తీరప్రాంత గ్రామాలలో కొత్త వ్యక్తుల సంచారంపై నిఘా వుంచాలని స్థానికులు ఎప్పటికప్పుడు అనుమానితుల కదలికలను తెలియజేయాలని డిఎస్పీ ఇందిర ప్రజలకు సూచించారు. ఇటీవల కావలి రూరల్ మండలంలో తీరప్రాంత గ్రామాల రక్షణపై డిఎస్పీ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన దాడులు, బొంబాయి తాజ్‌హోటల్‌లో జరిగిన దాడులన్ని ఉగ్రవాదులు జలమార్గం ద్వారా మన భూభాగంలోకి చొచ్చుక వచ్చి చేసిన దాడులేనని వివరించారు. దీనిని దృష్టిలో వుంచుకొని తీరప్రాంత భద్రతకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ప్రతి మత్స్యకారుడు ఒక సైనికుడిగా భావించి దేశరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. ఇందుకోసమే మెరైన్ పోలీస్, హోమ్‌గార్డుల నియామకాల్లో మత్స్యకారుల పిల్లలకు ప్రాధాన్యం కల్పిస్తున్నామన్నారు. త్వరలో తుమ్మలపెంటలో మెరైన్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తీరప్రాంత గ్రామాల్లో అపరిచితుల కదలికలు గుర్తిస్తే మెరైన్ పోలీస్‌స్టేషన్ టోల్ ఫ్రీ నెంబర్ 1093కి గాని, లోకల్ పోలీస్ టోల్‌ఫ్రీ నెంబర్ 100కు గాని ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెరైన్ సిఐ రవికుమార్, రూరల్ సిఐ ప్రసాద్, ఎస్ఐలు గిరిబాబు, నాగేశ్వరరావు, పెద్దకాపు, చిన్నకాపులు పాల్గొన్నారు.

● కావలిలో

## గందరగోళంగా వార్డుల విభజన!

కావలి పట్టణంలో వార్డుల పునర్విభజన ప్రక్రియ గందరగోళంగా మారింది. అధికారపార్టీ నేతలు తమకు అనుకూలంగా పునర్విభజన ప్రక్రియను మలచుకొన్నారని విపక్షాలు ఆరోపిస్తుండగా, అధికారపార్టీకే చెందిన మరో వర్గం నేతలు వీరితో గొంతు కలుపుతున్నారు. కావలి మునిసిపాల్టీ పరిధిలో గతంలో 37 వార్డులు వుండేవి. పునర్విభజన అనంతరం ఇవి 40 వార్డులయ్యాయి. ముసునూరు, మద్దూరుపాడు, బుడంగుంట గ్రామాలను ఇటీవల పురపాలక పరిధిలో విలీనం చేశారు. ముసునూరును మూడు వార్డులుగా, బుడంగుంటను ఒక వార్డుగా, మద్దూరుపాడును ఒక వార్డుగా చేయడంతోపాటు పాత వార్డులలో రెండింటిని తీసివేసి మొత్తం 40 వార్డులు చేశారు. వీటిలో అధికభాగం వార్డుల రూపురేఖలు మారిపోయాయి. అధికారపార్టీకి చెందిన గ్రంధి యానాదిశెట్టి మంత్రి అండతో అధికారులపై ఒత్తిడితెచ్చి ఈ పని చేశాడంటున్నారు.

● గూడూరు ఆర్టీసిలో

## టిమ్ విధానంపై రభస!

గూడూరు ఆర్టీసి డిపోలో టిమ్ నిర్వహణపై డిపో మేనేజర్‌కు, యూనియన్ నేతలకు మధ్య వివాదం నెలకొనింది. సాధారణంగా దూరప్రాంతాలకు వెళ్లే బస్సు సర్వీసుల్లో కండక్టర్ లేకుండా ఇద్దరు డ్రైవర్లను నియమించి వాళ్లే టిక్కెట్ ఇచ్చేలా టిమ్ విధానాన్ని ఏర్పాటు చేస్తారు. ఈ విధానాన్ని గత కొంతకాలంగా వివిధ కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో గూడూరు – తిరుమల మధ్య నడిచే బస్సుల్లో ఈ విధానాన్ని ప్రవేశపెట్టదలచారు డిపో మేనేజర్. ఈ మేరకు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. దీనికి సిబ్బంది ఒప్పుకోలేదు. డిపో మేనేజర్ ఏకపక్ష నిర్ణయాలతో సిబ్బంది కడుపుకొడుతున్నారని, గూడూరు – తిరుమల మధ్య ఘాట్‌రోడ్డులో డ్రైవర్ ఒక్కడే వుండి అతడే టిక్కెట్లు ఇవ్వాల్సి రావడం వల్ల ప్రయాణం కష్టతరంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కండక్టర్లకు పని లేదని సాకుచూపనే ఈ ఎత్తుగడ అంటున్నారు.

● విజయమ్మ చెప్పారు...

# వెంకటగిరి టిక్కెట్ నాదే!



వెంకటగిరి టిక్కెట్ తనకేనని, నియోజకవర్గం నుంచి వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ తరపున బరిలోకి దిగేది తానేనని, ఇందులో ఎలాంటి సందేహాలకు తావులేదని ఆ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు స్పష్టం చేశాడు. ఈ మేరకు పార్టీ గౌరవాధ్యక్షురాలు వైఎస్ విజయమ్మ నుంచి తనకు స్పష్టమైన హామీ లభించిందని తెలిపారు. ఇటీవల విజయమ్మను కలసిన సందర్భంలో ఆమె తనతో మాట్లాడుతూ వెంకటగిరి టిక్కెట్ గురించి అధైర్యపడొద్దని, జగన్‌బాబు మీకే టిక్కెట్ ఇస్తారని చెప్పారని తెలిపారు. ఇటీవల కలువాయి వచ్చిన కొమ్మి లక్ష్మయ్యనాయుడు స్థానిక పడమటివీధి సెంటర్‌లో గల ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడ జరిగిన సభలో మాట్లాడారు. పార్టీ పెద్దల ఆశీస్సులు పుష్కలంగా వున్న తనకు అందరూ సహకరించాలని, ఎన్నికలలో గెలుపుకు కృషి చేయాలని కోరారు. కలువాయి మండలాన్ని సొంతమండలంగా భావిస్తున్నానని, ఎన్నికల అనంతరం ఈ మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి మద్దతుదారులకు, ఎంపిటిసి, జడ్పీటిసి అభ్యర్థులకు ఓట్లు వేసి మెజార్టీతో గెలిపించాలని కోరారు. కొమ్మి లక్ష్మయ్యనాయుడు టిక్కెట్‌పై బహిరంగంగా వ్యాఖ్యానించడంతో గత కొంతకాలంగా కొమ్మికి టిక్కెట్ రాదని మేకపాటి వర్గీయులు చేస్తున్న ప్రచారానికి తెరపడినట్లైంది. ఈ సమావేశంలో అనిల్‌కుమార్‌రెడ్డి, రఘురామిరెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, జగదల్‌నాయుడు పాల్గొన్నారు.









ఢిల్లీలో కేంద్ర రైల్వేశాఖ సహాయమంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డిని కలసి బిట్రగుంటలో వివిధ రైల్వే ప్రాజెక్ట్‌ల ఏర్పాటుకున్న అవకాశాలపై వినతిపత్రం సమర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి. ప్రక్కన కర్రెద్దుల రమేష్, మాధవరావు, రామచంద్రారెడ్డి, సోము శ్రీనివాసులురెడ్డి, మేకల సాల్మన్.

# ఆముదాలదిన్నెలో అన్నీ సమస్యలే!

## అధికారులు దయ చూపాలి.

కావలి రూరల్ మండలంలో గల ఆముదాల దిన్నె ఎస్సీ, ఎస్టీ కాలనీ వాసుల కనీస సౌకర్యాలకు నోచుకోక, ప్రభుత్వం అందించే ఎలాంటి పథకాలు దరిచేరక అభివృద్ధికి ఆమడ దూరంగా బ్రతుకుతున్నారు. కాలనీ ఏర్పడి నలభై ఏళ్లు గడుస్తున్నా ఇంతవరకు ఎలాంటి వసతి సౌకర్యాలు వీరికి అందుబాటులో రాలేదు. త్రాగునీరు లేక, విద్యుత్ సౌకర్యం ఏర్పడక, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్లకు నోచుకోక, రేషన్‌కార్డు, ఫించన్లు మంజూరు కాక ఈ కాలనీ వాసులు ప్రభుత్వ పథకాలు దేనికి లబ్ధి పొందక దూరంగా జీవనం గడపాల్సిన పరిస్థితులు నెల కొంటున్నాయి. త్రాగునీటి కోసం దూర ప్రాంతాలకుపోయి బిందెలతో నీళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు స్థానికులు. ఇక రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా వుంది. సరైన రహదారులు నిర్మించకపోవడంతో నడవడానికే కష్ట తరంగా మారుతున్నాయి. వర్షం వస్తే పరిస్థితి ఎంత దయనీయంగా వుంటుందో చెప్పనవసరం లేదు. అధికారులు, ప్రజా ప్రతినిధులకు తమ సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు విన్నవించుకొన్నా ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు కాలనీ వాసులు.

# మన్నారుపోలూరులో మంచినీటి ఎద్దడి!

## నీరున్నా తాగే వసతి లేదు

నీటి వనరులు పుష్కలంగా వున్నా స్థానిక ప్రజలకు మంచినీరు అందని పరిస్థితులు నెలకొంటున్నాయి మన్నారుపోలూరులో. ఈ గ్రామం నుంచే సూళ్లూరుపేట మునిసిపాలిటీ పరిధిలోగల ప్రాంతాలన్నింటికి తాగునీరు అందుతుంది. కానీ అక్కడి ప్రజలకు మాత్రం చుక్కనీరు అందక దాహంతో అల్లాడి పోవాల్సి రావడం చూసేవారిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. మిగతా ప్రాంతాలకు ఇక్కడ నుంచి నీటి సరఫరా జరుగుతున్న, తమ గొంతు తడుపుకొనేందుకు వీలు లేక దూరప్రాంతాలకు వెళ్లాల్సి రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు మన్నారుపోలూరు ప్రజలు. ఎన్‌టిఆర్ నగర్, న్యూకాలనీ, పూసలకాలనీ ప్రజలు మంచినీటి కోసం అల్లాడి పోతున్నారు. సమీపంలోగల చెరువులో మోటారు పాయింట్లు వేసి పైపులైను ద్వారా త్రాగునీరు అందించే ఏర్పాట్లు చేసినా అది కొద్దికాలానికే మూలన పడింది. మోటార్లు రిపేర్లు చేయించమని, పైపులైన్లలో నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడమని సంబంధిత అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో స్థానికులు పొలాల్లో చెలమలు త్రవ్వుకొని నీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది.

# సేవలకు దూరంగా మీ సేవా కేంద్రాలు!

## నిత్యం ఏదో ఒక మెలికతో సేవల స్తంభన.

ప్రభుత్వం ప్రజలకు సులభంగా వివిధ రకాల సేవలు అందజేసేందుకు ఏర్పాటు చేసిన మీసేవా కేంద్రాల లక్ష్యం నెరవేరడం లేదు. వివిధ రకాల సర్టిఫికేట్లు పొందేందుకు మీసేవా కేంద్రాలకు వెళ్లేవారికి నిరాశే ఎదురౌతోంది. ఉదయగిరి నియోజకవర్గ పరిధిలో ఇలాంటి సమస్యలే ఎదుర్కొంటున్నారు ప్రజలు. సులభంగా వేగంగా సేవలను అందించడమే మీ సేవల ఏర్పాటులో ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం ప్రకటనలు చేస్తున్నా ఆచరణలో మాత్రం అందుకు విరుద్ధంగా కష్టంగా, నిదానంగా సాగుతుండ దంతో ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడడం లేదు. వివిధ ధృవీకరణ పత్రాలు ఇతరత్రా అవసరాల నిమిత్తం ఈ కేంద్రాలకు వచ్చిన వారికి అది రావడం లేదు, ఇది రావడం లేదు, సర్వర్ పని చేయనందున సమస్య వచ్చిందని తరచూ చెబుతుండడంతో ప్రజలు విసిగి వేసారిపోతున్నారు.

○ వెంకటగిరి

# మార్కెట్ గబ్బు గబ్బు!

## పట్టించుకోని మునిసిపాలిటీ

వెంకటగిరి మున్సిపల్ పరిధిలో గల మాంసం మార్కెట్ అధ్వాన్నంగా తయారైంది. వ్యర్థాలు, చెత్తా చెదారాలతో నిండి వుండడంతో మార్కెట్‌లోకి అడుగుపెడితే భరించలేని దుర్వాసన వెదజల్లుతుండడంతో ఇక్కడకు వచ్చే కొనుగోలుదారులు ఈ దుర్గంధం భరించలేక అల్లాడిపోతున్నారు. దీనికి తోడు మార్కెట్‌లో నీటివసతి లేకపోవడంతో మార్కెట్‌లో వ్యాపారాలు చేసేవారు మాంసాన్ని శుభ్రపరచేందుకు ఇతరత్రా అవసరాలకు నీళ్ల లేక బయట నుంచి తెచ్చుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రోజూ చెత్తను, మాంసం వ్యర్థాలను తొలగించాల్సిన మున్సిపాలిటీ సిబ్బంది ఆ పని తమది కాదన్నట్లు వ్యవహరిస్తుండడంతో మాంసం మార్కెట్ పరమ చండాలంగా మారింది. ఇక సాధారణ కూరల మార్కెట్ పరిస్థితి దాదాపు ఇంతే. మార్కెట్ వేలం పాటల ద్వారా మున్సిపాలిటీకి ఏటా నాలుగు లక్షల రూపాయల నుంచి ఐదు లక్షల రూపాయల దాకా ఆదాయం వస్తున్నా మార్కెట్‌లో కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి మార్కెట్‌లో కనీస సౌకర్యాలు కల్పించాలని, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుకొంటున్నారు.

# అందరూ బ్యాంక్ ఖాతాలు తెరవాలి!

ప్రతిఒక్కరూ తప్పనిసరిగా బ్యాంకు ఖాతాను కలిగి వుండాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ నుంచి నగదు జమ పథకం అమల్లోకి వస్తుందని, దీని ద్వారా నేరుగా లబ్ధిదారుని బ్యాంకుఖాతాలో నగదు జమ అవుతుందన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ బ్యాంక్ ఖాతా కల్గివుండేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఉదయగిరి మండల పరిషత్ కార్యాలయంలో ఇటీవల జరిగిన బ్యాంకర్ల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని వివిధ అంశాలను వివరించారు. 2012–13 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో పంట రుణాల లక్ష్యం 1800కోట్లు కాగా, 2013–14 ఆర్థిక సంవత్సరానికి ఈ లక్ష్యం 2,400కోట్లుగా ఏర్పరచుకొన్నట్లు తెలిపారు. రెండువేల మంది జనాభా వున్న గ్రామాల్లో బ్యాంకు కరస్పాండెంట్లను నియమిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఇడి సోమయ్య, బిసి కార్పొరేషన్ ఇడి కోటేశ్వరరావు, ఎంపిడిఓ బండారు శ్రీనివాసులు, సిండికేట్ బ్యాంక్ మేనేజర్ కృష్ణ మోహన్ పాల్గొన్నారు.

# ఉదయగిరిలో దొంగనోట్లు!

ఉదయగిరి ప్రాంత పరిధిలో దొంగనోట్ల చలామణి అధికంగా వుండడంతో సామాన్య ప్రజలు, వ్యాపారులు హడలిపోతున్నారు. ఏది దొంగనోటో, ఏది అసలైననోటో తెలుసుకోలేక సతమతం అవుతున్నారు. 500, 1000 రూపాయల నోట్లు దొంగనోట్లు పెద్దఎత్తున మార్పిడి అవుతున్నట్లు సమాచారం. తమిళనాడు, పాండిచ్చేరి, ముంబాయి, బెంగళూరు నుంచి ఈ నోట్లను కొన్ని ముఠాలు జిల్లాకు తీసుకొని వచ్చి చాకచక్యంగా మారుస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇటీవల గత కొంతకాలంగా ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని మారుమూల గ్రామాల్లో సైతం ఇలాంటి దొంగ నోట్లు బయటపడడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కూలీనాలీ చేసుకొనే వారి వద్ద నుంచి సామాన్య, మధ్యతరగతి ప్రజలు బజారుకెళ్లి నోట్లు మార్చాలంటే వ్యాపారులు పట్టిపట్టి చూస్తుండడంతో ఇదెక్కడి తంటా అని లబోదిబోమంటున్నారు. బ్యాంకుల్లో దొంగనోట్లు వచ్చిన సందర్భంలో ఈ విషయం బయటపడుతోంది. దీనిపై పోలీసులు నిఘూపెడితే దొంగనోట్లు మార్పిడి చేసే ముఠా గుట్టురట్టవుతుందని ఈ ప్రాంత ప్రజలు కోరుకొంటున్నారు.

● కలగానే

# చిప్పలేరు వంతెన!

## ఇబ్బందిపడుతున్న ప్రజలు.

నెలల తరబడి హామీలు ఏళ్లు గడుస్తున్నా నెరవేరకపోవడం, రాకపోకలు సాగించేందుకు వేరేదారిలేక ప్రమాదమని తెలిసినా చిప్పలేరుపై పడవల్లో ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది కావలి తీరప్రాంత ప్రజలకు. బోగోలు, కావలి తీరప్రాంత గ్రామాల వారు అల్లూరు, నెల్లూరు, కావలికి రాకపోకలు సాగించాలంటే చిప్పలేరుపై పడవ ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఏరులో ప్రయాణించే సమయంలో పలుసార్లు ప్రమాదాలకు గురై, పడవలు, తెప్పలు బోల్తాపడి పలువురు మరణించిన ఘటనలు వున్నాయి. నీటి ఉధృతి పెరిగినపుడు, ఆటుపోట్లు సంభవించినపుడు పడవ ప్రయాణం అంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని వుండడమే అన్నట్లుగా విధిలేని పరిస్థితుల్లో తిరుగుతున్నారు ఈ ప్రాంత ప్రజలు. చిప్పలేరు ఒకవైపు కావలి రూరల్‌మండలం, మరోవైపు బోగోలు మండలం వుంది. దగ్గర్లో అల్లూరు మండలాలు వున్నాయి. అన్నగారిపాళెం, వెంకటేశ్వరపురం, శింగిరి గిరిపాళెం, నడింపల్లి లక్ష్మీపురం, తదితర ప్రాంతాల ప్రజలు చుట్టుప్రక్కల ప్రాంతాలకు పోవాలంటే ఈ ఏరు దాటే వెళ్తుంటారు. ఈ పరిస్థితుల్లో వంతెన లేకపోవడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నాయి తప్పితే ఇక్కడ వంతెన నిర్మాణం ఇంతవరకు జరగలేదు. ఇటీవల ఆర్థికమంత్రి ఆనం రామనారాయణరెడ్డి మరోసారి 14కోట్లతో చిప్పలేరుపై వంతెన నిర్మిస్తున్నట్లు చెప్పినా ఆచరణలో నోచుకోకపోవడంతో చిప్పలేరుపై ప్రయాణం ప్రాణాపాయంగా మారింది.




నెల్లూరువాసి సూక్ష్మప్రతిరూపాల సృష్టికర్త షేక్ ముసవ్వీర్ నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా బంగారు పలక నమూనాను కంటిరెప్పపై ప్రదర్శిస్తున్న దృశ్యం. ఇన్‌సెట్‌లో ముసవ్వీర్.

● నత్తనడకన వెంకటగిరి

# మోడల్ స్కూల్ భవన నిర్మాణ పనులు!

## ఎప్పటికి పూర్తయ్యేనో?

వెంకటగిరి పట్టణంలో నిర్మాణంలో వున్న మోడల్‌స్కూల్ భవన పనులు ఎన్నటికి పూర్తవుతాయోనన్న సందేహం కల్గుతోంది. కేంద్రప్రభుత్వ సహకారంతో రాష్ట్రప్రభుత్వ మాధ్యమిక విద్యామిషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ మోడల్ స్కూల్‌కు కొత్తగా భవనాన్ని 3.02కోట్ల రూపాయల నిధులతో నిర్మించేందుకు పూనుకొన్నారు. దీనికోసం 2011వ సంవత్సరంలో స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో నిర్మాణ పనులు ప్రారంభించినా ఇంతవరకు పూర్తికాకపోవడం స్థానిక ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నది. భవన నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తవుతాయో? ఎప్పుడు తమ పిల్లలు అందులో చదువుకొంటారో నన్న సందేహం. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో తరగతులు ఏర్పాటు చేస్తామని చెప్పినప్పటికీ ఇంతవరకు ఆ దిశగా ఎలాంటి ప్రయత్నం వుండకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో ఆందోళన మొదలయ్యింది. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆంగ్లమాధ్యమాన్ని అందుబాటులోకి తేవాలన్న ఈ మోడల్‌స్కూల్ ఏర్పాటులో ప్రభుత్వ ఉద్దేశం. అయితే అధికారుల్లో చిత్తశుద్ధి కొరవరడంతో అటు భవన నిర్మాణాలు ఏడాదిపైగా సాగుతుండడం, అడ్మిషన్ల ప్రక్రియపై స్పష్టత లేకపోవడంతో సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

● శాఖల మధ్య వివాదాలతో

# నిలచిన రోడ్డు విస్తరణ పనులు!

## ఆర్‌అండ్‌బి, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖల మధ్య లడాయి


రెండు శాఖల మధ్య తలెత్తిన వివాదం రోడ్డు విస్తరణ పనుల పాలిట శాపంగా మారింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా వున్నాయి. సర్వేపల్లి నియోజవర్గ పరిధిలోని వెంకటాచలం నుంచి ముత్తుకూరు మండలంలోని పంటపాళెం వరకు 11 కోట్ల రూపాయలతో రోడ్ల విస్తరణ పనులు చేపట్టారు. వెంకటాచలం నుంచి ఇస్కపాళెం వరకు ఈ పనులు జరిగాయి. ఇక్కడే సమస్య తలెత్తింది. ఇస్కపాళెం, నిడిగుంటపాళెం గ్రామాల్లో రోడ్డు ప్రక్కనే మంచినీటి పైపులైను వుండడంతో పనులకు ఆటంకం ఏర్పడింది. పైపులు తీసివేసి రోడ్డు విస్తరణ పనులు జరిపితే భవిష్యత్తులో ఇబ్బందులు వుండవన్నది ఆర్‌అండ్‌బి అధికారుల వాదన. వీటిని మార్చాలంటే అందుకు అయ్యే ఖర్చులను ఆర్‌అండ్‌బి అధికారులు భరించాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు తెగేసి చెప్పారు. చివరకు 10 లక్షలు భరించేందుకు ఆర్‌అండ్‌బి ముందుకు వచ్చినా మొత్తం 15 లక్షలు ఖర్చవుతున్నందున ఆ మొత్తం అంతా భరించాల్సిందేనని ఆర్‌డబ్ల్యుఎస్‌శాఖ మెలిక పెట్టడంతో రెండు శాఖల మధ్య వివాదం నెలకొనింది. ఫలితంగా రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోయాయి. దీనికితోడు సర్వేపల్లి, ఇస్కపాళెం, నిడిగుంటపాళెం తదితర గ్రామాల్లో ఈ విస్తరణ పనుల కారణంగా విద్యుత్ స్తంభాలు మార్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. వీటికి విద్యుత్‌శాఖ 10లక్షలు చెల్లించాలని అడుగుతున్నారు. ఈ సమస్యల నడుమ రోడ్డు విస్తరణ పనులు ఎన్నటికి పూర్తవుతాయోనని ప్రజలు సందేహం వ్యక్తం చేస్తున్నారు.

జమీన్‌రైతు
పాగతోట, నెల్లూరు - 524 001
ఫోన్: 0861 - 2327354
సెల్: 98489 66190
జీవిత చందా రూ.1000లు
సంవత్సర చందా
స్వదేశంలో రూ.200లు
విదేశాలకు రూ.1000లు

# విద్యుత్ కోతలతో ఇబ్బందులు!

## ● ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన కావలి ఎమ్మెల్యే

విద్యుత్‌కోతల కారణంగా రైతులు, సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కావలి శాసనసభ్యుడు బీద మస్తాన్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఎడాపెడా కోతలు విధుస్తుండడంతో సాగునీరు అందక రైతులు, రొయ్యల పెంపకందార్లు, చిన్నతరహా పరిశ్రమల నిర్వాహకులు, సాధారణ ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. దీనిపై ఎలక్ట్రిసిటి బోర్డు ఛైర్మన్‌ను ఇటీవల కలసి సమస్య తీవ్రతను తెలియజేశానని వివరించారు. ఇటీవల మస్తాన్‌రావు కావలి పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల ప్రజలు మంచినీటి సమస్య గురించి, కరెంటు కోతల గురించి తెలపడంతో పైవిధంగా స్పందించారు. ప్రజలు విద్యుత్ కోతల కారణంగా పడుతున్న కష్టాల గురించి తెలుసుకొన్న ఆయన దీనిపై కొంత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఛైర్మన్‌తో కూలంకషంగా చర్చించామన్నారు. నిర్ణయించిన సమయంలో మాత్రమే విద్యుత్ సరఫరా నిలిపివేయాలని మిగతా సమయాల్లో కరెంటు సరఫరాల్లో ఇబ్బందులు కలుగకుండా చూడాలని తెలిపామన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. కోట్లాదిరూపాయలు నిధులు తెచ్చినా పనులు ప్రారంభించడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నాదంటూ అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చేపట్టిన పనులను సకాలంలో, త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి, తెలుగుదేశంపార్టీ నాయకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, పాండురంగారావు, ఆత్మకూరి బ్రహ్మయ్య, గాదంశెట్టి వేణు, వెంకయ్య, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.





● పాల సముద్ర మథనం కోసం

# శ్రీ మహావిష్ణువు ఎత్తిన కూర్మావతారం!

ధర్మ రక్షణ కోసం విష్ణుమూర్తి వివిధ అవతారాలను ధరించాడు. ధర్మ సంస్థాపన కోసం ఎంత శక్తి అవసరమో, అంత శక్తితో అవతరించి, అంతే శక్తిని మాత్రమే వినియోగించి లోకాన్ని ఉద్ధరిస్తుంటాడు. అలా విష్ణుమూర్తి దశావతారాలను ఎత్తగా వాటిలో రెండో అవతారమే కూర్మావతారం. ఇది మిగతా అవతారాల మాదిరిగా రాక్షస సంహారం కోసం అవతరించకపోయినా విశిష్ట ప్రయోజనం కోసం ఉద్దేశింపబడిన అవతారం. పాల సముద్రాన్ని చిలికేందుకు శ్రీహరి ఎత్తిన అవతారమే ఈ కూర్మావతారం. కూర్మం అంటే తాబేలు. తాబేలు రూపంలో విష్ణుమూర్తి అవతరించి మందర పర్వతాన్ని సముద్రంలోకి పడిపోకుండా ఎత్తిపట్టాడు. సాధారణంగా తాబేలుకు వీపుపై వుండే చిప్ప గట్టిగా వుంటుంది కాబట్టి ఆ రూపంలో బరువు మోస్తూ, బాధను భరిస్తూ అమృతం పుట్టేందుకు సహకారం అందించాడు శ్రీహరి.

కూర్మ అవతారానికి సంబంధించి పురాణ గాథ ఒకటి ప్రచారంలో వుంది. సృష్టి ఆరంభమైన రోజుల్లో స్వర్గలోకంలో ఇంద్రుడి కోసం విశ్వకర్మ నిర్మించిన సుధర్మ అనే సభాభవనం వుండేది. ఆ సభలో ఒకనాడు దేవతలంతా సమావేశమయ్యారు. త్రిమూర్తులు, ఇంద్రుడు, అష్ట దిక్పాలకులు, మహర్షులు, నవగ్రహాలు, సూర్యచంద్రులు, యక్ష, గంధర్వ, కిన్నెర కింపురుషులు తదితరులు అక్కడకు విచ్చేశారు. ఆ సమయంలో ఆనంద పరవశుడైన బ్రహ్మ మృదంగం వాయిస్తుండగా, విష్ణుమూర్తి తాళం వేస్తుంటే, శివుడు తాండవం చేశాడు. ఆ సందర్భంలో కుబేరుడు లేచి ధనాధిపతిగా విష్ణుమూర్తి తనను నియమించినప్పటికి ఇప్పుడు అవన్నీ కోల్పోయానని విన్నవించుకొంటాడు. దేవతలందరికీ రత్నాలు, నిధులు ఇవ్వడంతో తన వద్ద ఏమీ లేవని తిరిగి వాటన్నిటిని సమకూర్చుకొనే ఉపాయాన్ని చెప్పమంటాడు. అప్పుడు శ్రీహరి నవనిధులను పొందేందుకు క్షీరసాగరాన్ని మథించాలని సూచిస్తాడు. ప్రళయ కాలంలో రత్నాలు, బంగారం క్షీరసముద్రంలో చేరాయి కనుక మథిస్తే గొప్ప నిధులు దొరుకుతాయని చెప్పి అందుకు సన్నాహాలు చేయమంటాడు. ఇందుకోసం రాక్షసుల సహాయం కోరతారు. మందర పర్వతాన్ని కవ్వంగా చేసుకొని వాసుకి అనే మహాసర్పాన్ని తాడుగా చేసుకొని సాగరమథనానికి సమాయత్తం అవుతారు. సముద్రాన్ని చిలికే సందర్భంలో పర్వతం బరువుగా వుండడం, క్రింద ఆధారం లేక పోవడంతో అది సముద్రంలోకి మునిగిపోతుంటుంది. దీనిని నివారించేందుకు శ్రీహరి కూర్మావతారాన్ని ధరిస్తాడు. పాల సముద్రంలో మునిగిపోతున్న పర్వతాన్ని తన వీపుపై నిలిపాడు. క్షీరసాగరంలో చిట్టచివరిగా లభించిన అమృతం కోసం దేవదానవులు కలహించుకోగా విష్ణుమూర్తి మోహిని రూపం దాల్చి రాక్షసుల్ని సమ్మోహితుల్ని చేసి దేవతలకు అమృతం ప్రసాదించాడు. విశిష్ట ప్రయోజనాన్ని ఆశించి శ్రీహరి ధరించిన కూర్మావతారం ప్రత్యేకత సంతరించుకొంది.



షుగర్ వ్యాధిగ్రస్తులకు
సంజీవని జెరిటిన్-డి

రాజకీయ కబుర్లు

# నల్లపరెడ్డి ప్రసన్న రాజీనామా బెదరింపు!



గూడూరు నియోజకవర్గానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థిగా పాశం సునీల్‌కుమార్‌ను ఎంపిక చేయించాలని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన ప్రయత్నం వికటించినట్లు తెలుస్తున్నది. నల్లపరెడ్డి కుటుంబానికి మొదట నుంచి గూడూరు నియోజకవర్గం పెట్టని కోట కాబట్టి, తను చెప్పిన అభ్యర్థిని ఎంపిక చేయాలని చాలాకాలం నుంచి జగన్‌ను కోరుతున్నాడు ప్రసన్న. అందుకోసం పాశం సునీల్‌కుమార్ పేరు ప్రతిపాదించాడు. అయితే ఎందువల్లనో సునీల్ అంటే జగన్‌కు సదాభిప్రాయం లేదు. అట్లని ప్రసన్నను ఈ దశలో కష్టపెట్టడమూ ఇష్టం లేదు. ఉభయ తారకంగా గూడూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ పదవికి పాశంతోపాటుగా, మాజీ జిప అధ్యక్షుడు సిహెచ్.బాలచెన్నయ్యకూ అవకాశం ఇచ్చాడు జగన్. ఈ విషయంలో జగన్‌ను ఒప్పించడానికి ఇటీవల జైలుకు వెళ్లాడు ప్రసన్న. అయితే ప్రసన్న ఎంత బ్రతిమలాడినా పాశంను అభ్యర్థిగా ప్రకటించడానికి అంగీకరించలేదట జగన్. రేపటి ఎన్నికలలో గెలిచే వారికి మాత్రం టిక్కెట్లు దక్కుతాయని, సర్వే నివేదికలో మెరుగ్గా తేలిన వారికి మాత్రమే అవకాశమని, ఇప్పటివరకు పాశంకు అటువంటి సర్వే మొగ్గు లేదు కాబట్టి, అభ్యర్థిత్వం ఇవ్వడం కుదరదని ఖండితంగా తేల్చి చెప్పాడట జగన్. ఎన్నికలలోగా కష్టపడి పని చేసి, మంచిపేరు తెచ్చుకొంటే అప్పుడు చూద్దాం అన్నాడట. ఆ తిరస్కారం ప్రసన్నకు కోపం తెప్పించింది. పాశం సునీల్‌కు టిక్కెట్ ఇవ్వకుంటే నేను నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని జగన్ ఆంతరంగికుల వద్ద బెదరింపులకు దిగుతున్నాడు ప్రసన్న కుమార్‌రెడ్డి. అయితే కొండా సురేఖ వంటి సీనియర్ నేత, తన కోసం మంత్రిపదవిని కూడా వదలుకొని వచ్చిన మహిళ విషయంలోనే రాజీనామా బెదరింపులకు ఖాతరు చేయలేదు జగన్. కొణతాల రామకృష్ణ విషయంలో అదే జరిగింది. ప్రసన్న రాజీనామా అస్త్రం మీద కూడా నీళ్లు చల్లడం తప్ప లొంగేది వుండదని ఆ పార్టీ పెద్దల అభిప్రాయం. అయితే నా చిన్ని పొట్టకు శ్రీరామరక్ష అన్నట్లు తనేదో తన పనేదోగా రాజకీయం నడిపే ప్రసన్న పాశం సునీల్ కుమార్ కోసం అంత తీవ్రస్థాయికి ఎందుకు వెళ్లాడన్నది ప్రశ్న. దానికి సమాధానం ఆయనకే తెలియాలి.

# కిరణ్‌కు పగ్గాలు!

డిఎల్.రవీంద్రరెడ్డి ఉద్వాసన ద్వారా ఢిల్లీలో తనకు తిరుగులేదని నిరూపించుకొన్న ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డికి అప్పుడే కష్టాలు వచ్చి పడ్డాయి. డిఎల్ విషయంలో ఆయన ప్రదర్శించిన తొందరపాటు, దూకుడు వైఖరి సోనియాగాంధీకి నచ్చలేదట. ముఖ్యమంత్రికి పగ్గాలు వేసి, అదుపు చేయకుంటే ఆయన కూడా మరొక వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వలె తయారౌతాడేమో అనే భయం ఆమెలో కల్గిందని చెప్తున్నారు. దాని ఫలితం కార్పొరేషన్ పదవుల పందారంలో బయటపడి పోతున్నది.

కార్పొరేషన్ పదవులు పూర్తిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇష్టాఇష్టాల మీదనే జరగడం సాంప్రదాయం. విధానపరంగా మాత్రమే అధిష్టానం సూచనలు ఇస్తున్నది. మహా అయితే కొందరు ఢిల్లీ పెద్దలు తమకు ఇష్టులైన వారి పేర్లను సిఫార్సు చేస్తూ వుంటారు. కానీ ఈసారి మాత్రం అందుకు భిన్నంగా ఏ కార్పొరేషన్ ఎవరికి ఇవ్వాలో సోనియాగాంధీకి చెప్పి, అనుమతి తీసుకోమని ముఖ్యమంత్రికి సమాచారం పంపాడట గులాం నబి అజాద్. కార్పొరేషన్ పదవులకు సోనియా అనుమతి అనేది అసాధారణ నిర్ణయం. దాని అర్థం కిరణ్‌కు పగ్గాలు వేయాలన్న ఆలోచనే అన్నది పరిశీలకుల అభిప్రాయం.

రేపు 20తేది మంత్రివర్గ విస్తరణ చేపట్టాలని తలపోస్తున్నాడు ముఖ్యమంత్రి. డిఎల్, ధర్మాన, సబిత వంటి వారు నిష్క్రమించడం వల్ల ఏర్పడిన ఖాళీలు భర్తీ చేయడం ఈ విస్తరణ ప్రధాన ఉద్దేశ్యం. కర్ణాటక ఎన్నికలలో తన సహకారం వల్ల ఢిల్లీలో తన మాటకు ఎదురుండదని, తాను కోరుకొన్న వారికి మాత్రమే మంత్రి పదవులు ఇచ్చుకోవచ్చునని ఆశపడుతూ వుండినాడు కిరణ్. తాజాగా గులాం నబి అజాద్ పంపిన సమాచారం ఆయన్ను ఇబ్బంది పెడుతున్నది. కార్పొరేషన్ పదవులకే తనకు స్వేచ్ఛ ఇవ్వని అధిష్టానం మంత్రిత్వాలకు ఇస్తుందా అన్న సంశయంలో పడిపోయి వున్నాడిప్పుడు.

# అనాథలుగా మారిన ముగ్గురు మిత్రులు!

శాసనసభ లాబీలలో మాజీ మంత్రులు డిఎల్.రవీంద్ర రెడ్డి, జెసి.దివాకర్‌రెడ్డి, శంకరరావులు అనుభవిస్తున్న కష్టాలు చూస్తే వారంటే గిట్టని వారికి కూడా జాలి కలుగుతున్నది. వీరు ముగ్గురూ మంచి మిత్రులు. శంకరరావు చేత కిరణ్ కుమార్‌రెడ్డికి వ్యతిరేకంగా విమర్శలు చేయించింది తతిమా ఇద్దరే అన్నది జగమెరిగిన రహస్యం. అనంతపురం జిల్లా రాజకీయాలలో రఘువీరారెడ్డికి ప్రాధాన్యత ఇవ్వడం కోసం జెసిని మొదటే పక్కన పెట్టాడు కిరణ్‌కుమార్‌రెడ్డి. తనపై ఆరోపణల వర్షం కురిపిస్తున్న శంకరరావును శంకరగిరి మాన్యాలు పట్టించాడు. తాజాగా డిఎల్.రవీంద్రరెడ్డికి కూడా అదే దుర్గతి పట్టించాడు. దీనితో వీరి ముగ్గురినీ పలకరించేవారు లేకుండా పోయారు. తమ ఉనికిని కాపాడుకోవడం కోసం నానా తంటాలు పడవలసి వస్తున్నది పాపం ఆ మిత్ర త్రయానికి. శాసనసభ లాబీలలో అటు ఇటు తిరుగుతూ కన్పించిన ప్రతి ఒక్కరితో ఏదో ఒక వంకతో మాట కలుపుతూ, తామూ వెలుగులో వున్నామన్పించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. అయితే తతిమా కాంగ్రెస్ వాదులు వారిని చూసి జాలిపడుతున్నారే తప్ప దగ్గరగా వెళ్లడానికి సంకోచిస్తున్నారు. వారితో స్నేహం చేస్తే ముఖ్యమంత్రి తమనెక్కడ శత్రు కూటమి క్రింద జమ కడుతాడో అన్నది భయం.

## నమ్మకమైన టైర్లు, వీల్ బ్యాలెన్సింగ్‌ల

# బ్రిడ్జిస్టోన్ సెలెక్ట్ షోరూం!

### నెల్లూరు పెద్దాస్పత్రి వద్ద పునఃప్రారంభం.



సర్వీసింగ్ సెంటర్.

టైర్ల రంగంలో బ్రిడ్జిస్టోన్ కంపెనీకి ఎంతో పేరు ప్రఖ్యాతులు వున్నాయి. అలాంటి కంపెనీ పేరుతో టైర్ల అమ్మకాలతోపాటు కార్లకు సంబంధించి వీల్ బ్యాలెన్సింగ్, అలైన్‌మెంట్‌లో కస్టమర్ల నమ్మకాన్ని చూరగొన్న సంస్థ పెద్దాస్పత్రి ఎదురుగా గల బ్రిడ్జిస్టోన్ సెలక్ట్ షోరూం. టైర్ల రంగంలో విశేష అనుభవం గడించిన పి.సతీష్ దీనిని ఏర్పాటుచేసి నిర్వహిస్తున్నారు. 2002లో చిన్నదిగా ఏర్పాటైన షాపు దినదినాభివృద్ధి చెంది నేడు విశాలమైన స్థలంలో అత్యాధునిక పరిజ్ఞానంతో కార్లకు సంబంధించిన వివిధ సర్వీసులను అందిస్తోంది. కస్టమర్లకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా వుండాలన్న ఉద్దేశంతో ప్రధాన రహదారిపైపు ప్రత్యేకంగా కస్టమర్స్‌లాంజ్‌ను నిర్మించారు. విశాలమైన ఈ గదిలో ఖరీదైన ఫర్నిచర్‌తోపాటు ఎయిర్ కండిషన్ సౌకర్యం కల్పించారు. దీన్ని ఆనుకొని వెనుకవైపు సువిశాల ప్రాంతంలో ఒకేసారి నాలుగైదు వాహనాలకు సర్వీసు అందించే సదుపాయం వుంది. వాహనాల పార్కింగ్‌కు ఇబ్బంది కలుగకుండా నిర్వాహకులు అన్ని చర్యలు చేపట్టారు. ఆధునీకరించుకొన్న




కస్టమర్స్ లాంజ్.

ఈ షాపును జూన్ 7న బ్రిడ్జిస్టోన్ సంస్థ రీజినల్ డిజిఎం మనోజ్ సిన్హా రీజినల్ మేనేజర్ ఆర్.రాజగోపాల్‌లు పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకుడు పి.సతీష్ మాట్లాడుతూ కస్టమర్లు తమపై పెట్టుకొన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా సర్వీసులను అందిస్తున్నామన్నారు. ఆధునీకరించిన షోరూంలో బ్రిడ్జిస్టోన్ టైర్ల అమ్మకాలతోపాటు, వీల్ బ్యాలెన్సింగ్, ఫిట్‌మెంట్, అలైన్‌మెంట్లకు రెండు మిషన్లను ఏర్పాటు చేశామన్నారు. దెబ్బతిన్న రిమ్ములను ఆధునిక పద్ధతిలో సరిచేసే సౌకర్యం అందుబాటులో వుందన్నారు. అలాగే నైట్రోజన్ ఇన్‌ఫ్లేషన్, ఖచ్చితమైన ఎయిర్‌ఫిల్లింగ్ అందించే వీలుందన్నారు. కార్ల వినియోగంలో టైర్ల పాత్ర ప్రధానమైనదన్నారు. ఎప్పటికప్పుడు టైర్లను చెక్ చేసుకొని బ్యాలెన్సింగ్, అలైన్ మెంట్ చేసుకోవడం తోపాటు గాలిని నిర్ణీత మోతాదులో పట్టించుకోవాలన్నారు. దీనివలన మైలేజ్ సామర్థ్యం పెరగడంతోపాటు టైర్ల మన్నిక పెరుగుతుందన్నారు. నెల్లూరుతోపాటు ఒంగోలులోనూ బ్రిడ్జిస్టోన్ షోరూంను నిర్వహిస్తున్నామని, ముందు ముందు కస్టమర్లకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి తెస్తామన్నారు.

# దాసరికి చెరసాల తప్పదా?



దాసరి నారాయణరావు చిక్కులలో పడిపోయాడు. సిబిఐ చక్రబంధంలో ఇరుక్కొని పోయాడు. జగన్ కేసుల తీరు చూస్తున్న వారికి ఆయనపై సిబిఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఫలితం ఎట్లా వుంటుందో చెప్పకుండానే అర్థమైపోతున్నది. జగన్ వలెనే ఆయన కూడా క్విడ్ ప్రో క్రో పద్ధతిలో తన కంపెనీ షేర్లు బదలీ చేశాడు. డబ్బు రూపంలో లంచాలు తీసుకొంటే న్యాయస్థానాలలో నిరూపించడం కష్టం. కేసు కూడా పెట్టలేరు. కానీ బ్యాంక్ లావాదేవీలు, షేర్ల బదలీల ద్వారా తీసుకొనే ముడుపులు చట్టానికి ఇట్టే చిక్కి పోతాయి. ఈ విషయంలో జగన్ చేసిన తప్పే దాసరి కూడా చేశాడు.

2004 ఎన్నికల సమయంలో దాసరి నారాయణరావు రాష్ట్రమంతా తిరిగి కాంగ్రెస్‌కు ప్రచారం చేశాడు. దాదాపు 300 సభలలో మాట్లాడాడు. ఆ కష్టాన్ని గుర్తించిన సోనియాగాంధీ ఆయన్ను కేంద్రంలో మంత్రిని చేసింది. బొగ్గు గనుల శాఖ ఇచ్చింది. నాలుగేళ్లపాటు ఆ పదవిలో వున్నాడాయన. అప్పట్లో బొగ్గు శాఖకు క్యాబినెట్ మంత్రిగా వుండిన శిబూ సొరేన్ రాజీనామా చేయడంతో దాసరికి పూర్తి స్వాతంత్ర్యం లభించింది. ఆ శాఖ ప్రధానికి బదలీ కావడం, బొగ్గు వ్యవహారాలు చూసే తీరిక ప్రధానికి లేకపోవడంతో ఆ శాఖ మొత్తాన్ని దాసరే నడిపించాడు. ఈ దశలో ఆయనపై ఆరోపణలు వెల్లువెత్తడంతో ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ పదవి నుంచి తొలగించాడు. ఆ నాలుగేళ్ల కాలం దాసరి జీవితంలో ఆర్థిక స్వర్ణ యుగం. అంతకు క్రితం ఆయన సినిమా కష్టాలు అనుభవిస్తూ వుండినాడన్న నిజం అందరికీ తెలుసు. కేంద్రంలో మంత్రి అయిన తర్వాత ఆయన తీరే మారిపోయింది. అప్పులు అదృశ్యమై ఆస్తులు పుట్టుకొని వచ్చాయి. అయితే ఈ భోగం ఎంతోకాలం నిలవలేదు. సిబిఐ కేసు దాఖలుతో ఆయన జీవితం జైలుపాలు కాక తప్పదని చెప్తున్నారు న్యాయ నిపుణులు.

దాసరి జైలుకు వెళ్తే కాంగ్రెస్ పార్టీ తనపై కక్ష కట్టి చెర పట్టిందని వైఎస్‌జగన్ చేస్తున్న ఆరోపణలకు విలువ లేకుండా పోతుంది. తప్పు చేస్తే జైలు తప్పదన్న భావన ప్రజలలో కలుగుతుంది. అందువల్లనే గత రెండు

కొరవ 14వ పేజీలో








## మేషం
అశ్వని, భరణి, కృత్తిక 1 పా

గతవారం వలె పనులన్నీ నిదానంగానే సాగుతాయి. వృత్తి, వ్యాపారస్తులకు కొంత అనుకూలం. ఆర్థిక లావాదేవీలు సంతృప్తినిస్తాయి. శరీరారోగ్యం బాగుంటుంది. మనోధైర్యం పెరుగుతుంది. శుభవార్తలు వింటారు. కీలక విషయాలలో నిర్ణయం తీసుకోలేకపోతారు. మనో విచారం, బంధువైరం, గృహంలో మార్పులు, బంధుమిత్రులతో తీర్థ యాత్రలు చేస్తారు. విద్యార్థులు తమ మనోగతాలను సాధిస్తారు.



## వృషభం
కృత్తిక 2,3,4 పా. రోహిణి, మృగశిర 1,2 పా

అన్ని రంగాల వారికి గ్రహానుకూలతలు వుండడం వల్ల తలపెట్టిన పనులన్నీ సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారులకు ఆర్థికాదాయం, ఆరోగ్యం, బంధుమిత్రులతో సఖ్యత, నూతన వాహన సౌకర్యం. మీ ప్రతిభకు గుర్తింపు, కీర్తిప్రతిష్టలు పెరుగుతాయి. వ్యవసాయదారులు తలపెట్టిన పనులు విజయవంతమౌతాయి. కళా, క్రీడాకారులు శుభవార్తలు వింటారు. గృహ నిర్మాణాది పనులు వేగవంతమౌతాయి.



## మిథునం
మృగశిర 3,4 పా. ఆర్ద్ర,పునర్వసు,1,2,3 పా

ఈవారం కొన్ని ఇబ్బందులు తప్పవు. ఇంట్లో శుభకార్యాల నిమిత్తం రుణం చేయవలసి వస్తుంది. తరచుగా శారీరక అలసట, ఆరోగ్య భంగం, మనోదుఃఖం, ప్రయాణాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు అవసరం. నిర్ణయాలు తీసుకొనేటప్పుడు ఆలస్యం జరుగుతుంది. వృత్తి, వ్యాపారాలు సామాన్యం. ఉద్యోగులకు స్థానచలనం లేదా గృహ మార్పులు, కుటుంబ వ్యక్తులతో తగాదాలుంటాయి.



## కర్కాటకం
పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష

గతవారం వలె వుండి, పనులలో ఇబ్బందులేర్పడతాయి. ఒకవార్త మీ ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. ఎన్ని సమస్యలున్నా మానసికంగా దృఢంగా, ఉత్సాహంగా వుంటారు. అవసరానికి ఔషధ సేవనం అవసరమౌతుంది. ప్రయాణాలందు కష్టాలు తప్పవు. సంతాన ఇబ్బందులు, నూతన కార్యాలు నిలచిపోవుట జరుగుతుంది. విద్యార్థులు పై చదువులకై చేసే ప్రయత్నాలు పర్వాలేదనిపిస్తాయి.



## సింహం
మఖ, పుబ్బ ఉత్తర 1 పా

ఈవారం మీ మాటకు తిరుగులేదు. ఎంతటి కార్యాన్నైనా పూర్తి చేయగలరు. అన్ని రంగాల వారికి ఆర్థిక లావాదేవీలు సంతృప్తినిస్తాయి. ఆరోగ్యం, ఉత్సాహం, మనోధైర్యం నూతన కార్యాల పట్ల అనుకూలిస్తుంది. వృత్తి, వ్యాపారాలలో మంచి సామర్థ్యం కనబరుస్తారు. బంధు మిత్రులతో విందు, వినోదాలలో పాల్గొంటారు. తీర్థ యాత్రలు చేస్తారు. విద్యార్థుల ఉన్నత చదువుల ప్రయత్నాలు ఫలిస్తాయి.



## కన్య
ఉత్తర 2,3,4పా, హస్త, చిత్తా 1, 2 పా

కొంతకాలంగా పడుతున్న ఇబ్బందులు తొలగి, కొన్ని సమస్యల నుండి బయటపడతారు. అనుకున్న పనులు సకాలంలో నెరవేరుతాయి. కుటుంబ సౌఖ్యం, సంతాన సౌఖ్యం, శరీరారోగ్యం సంతృప్తినిస్తుంది. భార్యాభర్తల అవగాహన, నూతన పరిచయాలు లాభిస్తాయి. రుణ సౌకర్యం ఫలించకపోవచ్చు. ప్రయాణాల పట్ల పలు జాగ్రత్తలు అవసరం. వ్యవసాయదారుల ఆర్థికాదాయం పర్వాలేదనిపిస్తుంది.

# వారఫలాలు

*తేది 15-6-2013 నుండి 21-6-2013 వరకు మేషంలో కేతువు; వృషభంలో కుజుడు; మిథునంలో రవి, బుధ, గురు, శుక్రులు; తులలో శని, రాహువులు; సింహ, కన్య, తుల, వశ్చికాలలో చంద్రుడు సంచరిస్తారు.*

## పంచాంగం

16తేది వరుణ సప్తమి, భానుసప్తమి. మృగశిర కార్తె.
18తేది దశపాకహర దశమి. సేతుబంధన, శ్రీరామేశ్వర ప్రతిష్ఠ.
19తేది స్మార్త ఏకాదశి, నిర్జల ఏకాదశి.
20తేది శ్రీశంకరుల కైలాస గమనం, కూర్మ జయంతి, చంపక ద్వాదశి, విద్యారణ్యుల ఆరాధన, రామానుజ మాధ్వ ఏకాదశి, రామలక్ష్మణ ద్వాదశి.

### శుభ ముహూర్తాలు

జూలై 8తేది వరకు గురుమూఢమి జరుగుతున్నందున శుభముహూర్తాలు లేవు. సీమంత, అన్నప్రాసనాది సామాన్య వ్యవహారాలకు శుభ ముహూర్తాలున్నాయి.

### జూన్ తిథులు

**జ్యేష్ఠ శుద్ధ**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 15 | శని | షష్ఠి | ప | 10.02 | గం.ల.వ |
| 16 | ఆది | సప్తమి | ప | 10.45 | గం.ల.వ |
| 17 | సోమ | అష్టమి | ప | 10.48 | గం.ల.వ |
| 18 | మంగళ | నవమి | ప | 10.07 | గం.ల.వ |
| 19 | బుధ | దశమి | ప | 08.42 | గం.ల.వ |
| 20 | గురు | ఏకాదశి | ఉ | 06.24 | గం.ల.వ |
| | | తదుపరి ద్వాదశి | తె | 03.48 | గం.ల.వ |
| 21 | శుక్ర | త్రయోదశి | రా | 12.31 | గం.ల.వ |

**అక్కరాజు బాలసుబ్రహ్మణ్యం**
7/34, దొడ్ల సుబ్బారెడ్డి నగర్, నవలాకులతోట, నెల్లూరు – 2. సెల్: 95819 76599.



## తుల
చిత్తా 3,4 పా, స్వాతి, విశాఖ 1,2,3 పా

గతంలోకన్నా మేలు. చేపట్టిన పనులలో పురోభివృద్ధి కనిపిస్తుంది. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత. ఆదాయం పర్వాలేదనిపిస్తుంది. అర్ధాంతరంగా ఆగిన పనులు, కొన్ని సమస్యలు పరిష్కారమౌతాయి. విద్యార్థులు తమ సమస్యలను అధిగమిస్తారు. వ్యవసాయదారుల అవసరానికి ఆదుకొనేవారుంటారు. రాజకీయులకు వ్యవహారానుకూలతలుంటాయి. పై వర్గాల మధ్య అవగాహన ఏర్పడగలదు.



## వృశ్చికం
విశాఖ 4 పా, అనూరాధ, జ్యేష్ఠ

గ్రహాల అననుకూలత వల్ల అన్ని రంగాల వారికి కష్టకాలమే. ఆదాయానికి మించిన ఖర్చులు, ప్రతి రోజూ ఏదో ఒక సమస్య. కొన్ని అవమానకర సంఘటనలు జరగవచ్చు లేదా కొంతకాలం రహస్య జీవనం సాగిస్తారు. పోలీసు కేసులు, ఇంటాబయట మాట పట్టింపులు, కుటుంబ వ్యవహార చిక్కులు మొదలైన విపత్కర పరిస్థితులుంటాయి. కళా, క్రీడాకారులకు తమ వృత్తిలక్ష్యాలపై అలసత్వం తగదు.



## ధనుస్సు
మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా

గతంలో తలపెట్టిన కార్యక్రమాలపై కొన్ని కీలక నిర్ణయాలు తీసుకొంటారు. వృత్తి, వ్యాపార ఆర్థిక లావాదేవీలు సంతృప్తికరం. ఉద్యోగులకు ప్రమోషన్లతో కూడిన బదిలీలు, భార్యాభర్తల సఖ్యత, శత్రువులు అదుపులో వుంటారు. వ్యవసాయదారులకు అత్యంత అనుకూలమైన కాలం. విద్యార్థులు అనుకున్న పనులు అనుకున్నట్లుగా పూర్తి చేస్తారు. సంతానానికి సంబంధించిన శుభవార్త వింటారు.



## మకరం
ఉత్తరాషాఢ 2, 3,4 పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా

గ్రహాల సంయోగం మిశ్రమ ఫలితాలనిస్తున్నందున అన్ని రంగాల వారు చేసే పనులలో కాస్త అప్రమత్తంగా వుండాలి. మీ అభివృద్ధికి సంబంధించిన భవిష్యత్ ప్రణాళికలు వేస్తారు. శుభవార్తలు వింటారు. వృత్తి, వ్యాపారాలలోని వారికి పనుల్లో ఆటంకాలున్నా ఆర్థికాదాయం బాగుంటుంది. విద్యార్థులు పై విద్యలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి కాని శ్రమ, మనోవిచారం, భయం వుంటాయి.



## కుంభం
ధనిష్ఠ 3,4 పా. శతభిషం, పూర్వ భాద్ర 1,2,3 పా

గ్రహానుకూలతల వల్ల అన్ని రంగాల వారికి ఆర్థిక వ్యవహారాలలో గుర్తింపు, రాణింపు. వృత్తి, వ్యాపార, ఉద్యోగాలలోని వారికి ఆర్థిక సమస్యలున్నా విరివిగా విరాళాలు, దానాలు చేస్తారు. భార్యాభర్తల మధ్య సరైన అవగాహన వుంటుంది. కుటుంబ సమస్యలు పరిష్కారమౌతాయి. విందు, వినోదాలలో పాల్గొంటారు. వ్యవసాయదారులకు ఆర్థిక సమస్యలున్నా అవసరానికి డబ్బు చేతికందుతుంది.



## మీనం
పూర్వాభాద్ర 4 పా, ఉత్తరాభాద్ర, రేవతి

తలపెట్టిన పనులు ప్రోత్సాహకరంగా వుంటాయి. ఆర్థికంగా, ఆరోగ్యపరంగా బాగుంటుంది. కీలక నిర్ణయాలు తీసుకొంటారు. చేసే వృత్తి, వ్యాపారాలు అనుకూలంగా వుంటాయి. గతంలో ఆగిన పనులు పూర్తి చేస్తారు. ఉద్యోగంలోని వారికి ఆదాయం పర్వాలేదు. కొన్ని రుణాలు చేయవలసి వస్తుంది. ఇతరులతో వివాదాల జోలికి వెళ్ల వద్దు. వ్యవసాయ రంగంలోని వారికి లాభిస్తుంది.

# సంస్కారులైన కుమారులే 'పున్నామ నరక' విమోచనకారులు!

*జి.ఆంజనేయులు చిత్తూరు*

** పుత్రులు పున్నామ నరకం నుంచి తప్పిస్తారట కదా?*

శాస్త్ర ఉవాచ అది. అలాగని ఆడపిల్లల పట్ల చులకన భావం కలిగి వుండటం మంచిది కాదు. ధర్మసూత్ర ధారణలో మహర్షి కౌలవ్యుడు సంస్కార వంతుడైన కుమారుణ్ని ఒకణ్ని కన్నా చాలు. వాడే పున్నామ నరకం నుంచి తప్పిస్తాడని చెప్పారు.

*విలపుల రేణుక ఒంగోలు*

** పూజ గదిలో చిన్న విగ్రహాలు, సాల గ్రామాలు వుంచి పూజించవచ్చా?*

భగవంతుడి పట్ల శ్రద్ధ, భక్తి వున్నప్పుడు ఏ రూపాలనైనా పూజించవచ్చు. మీపై మీకు నమ్మకం వున్నప్పుడు ఇతరులేం చెప్పినా వినకండి. అనుమానాలే మానసిక క్షోభను కలిగిస్తాయి. ధైర్యంగా చేసేది చెయ్యండి.

*డి.విశ్వంశర్మ చినక్రాక*

** యంత్ర ప్రతిష్ట తర్వాత మంత్ర బీజాక్షరాలు పఠించాలా?*

అక్షర పఠన అవసరం లేదు. ధూపం, దీపం, నైవేద్యం విషయంలో శ్రద్ధ తీసుకోండి చాలు.

*ఎస్.హరీష్ నెల్లూరు*

** దుష్ట పూజలతో, చేతబడులతో మనిషికి హాని కలిగిస్తారట నిజమేనా?*

అంతటి శక్తిమంతులైన మంత్ర శక్తివంతులు ఇప్పుడు నాకైతే కనిపించడం లేదు. మానసిక దౌర్భల్యం వున్నవాళ్లు ఇలాంటి వాటిని నమ్మి చేజేతులా జీవితాల్ని పాడు చేసుకొంటున్నారు.

*టి.ఉమాశశి గుంటూరు*

** కందాయ ఫలములలో మూడవ స్థానం 'సున్న' వచ్చినా, మధ్యస్థానం 'సున్న' వచ్చినా ఫలితములు చెప్పండి?*

రెండవ స్థానం అట్లావస్తే మానసిక వత్తిడి అని, మూడవ స్థానమైతే 'ధన హాని' అని శాస్త్రాలు చెబుతున్నాయి.

*ఎం.ఉమాదేవి కర్నూలు*

** హస్త 2వ పాదం. నాలుగు సంవత్సరాలుగా పిల్లలు మాట వినడం లేదు. ఏంచేయాలి?*

మీది కన్యరాశి, అధిపతి బుధుడు. మీ వృక్ష దేవత ఆమ్ర(మామిడి). కనుక ఎనిమిది మొక్కల్ని నాటి పోషించండి. మొక్కలు పెరిగేకొద్దీ పిల్లల ప్రవర్తనలో మార్పు వస్తుంది.

*ఎన్.వైతరణి కలిగిరి*

** వృక్షవేధను గురించి ఎప్పుడూ రాస్తుంటారు మీరు.*

పరాశరుడు మొదలు వాస్తు శాస్త్రవేత్తలందరూ వృక్షాల్ని వనదేవతలనీ, వృక్షంలేనిదే మానవుల మనుగడ అసాధ్యమని చెప్పారు. వృక్షాలు నశించిన ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులేర్పడి, అవి ఎడారులుగా మారి తీరుతాయి.

## వాస్తు సందేహాలు సమాధానాలు

**ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి**
4వ వీధి, గాయత్రినగర్, ఎ.కె. నగర్ పోస్టు, నెల్లూరు-4.
ఫోన్: 2322345, సెల్: 9490125878.

*పి.శరణ్య గూడూరు*

** అమ్మాయి వివాహం చేశాక మానసికంగా బాగాలేదు.*

తూర్పు గృహంలో ఆగ్నేయం అగాధం, మెట్ల తీరులో లోపాలు, దక్షిణ ఉత్తర దోషాలు ఆడపిల్లలపై ప్రభావం చూపిస్తాయి. అమ్మాయికి జన్మ నక్షత్రం ప్రకారం 'రత్నం'(నిర్ణీత) ధరింపజేయండి.

*టి.వి.సంగీత విజయవాడ*

** మంచి జీవితం కావాలంటే ఏం చేయాలి?*

భృగు సంహిత ఇలా చెబుతున్నది. నక్షత్ర యుక్తమైన దేవతని, వృక్షాన్ని పూజిస్తే వారి జీవితం సుఖమయం అవుతుందని మీ దేవత శివుడు. వృక్ష దేవత అశ్వత్థ వృక్షం.

*డి.స్వర్ణ సూళ్లూరుపేట*

** ఎప్పుడూ ఏదో ఒక అనారోగ్యం పీడిస్తూ వుంటుంది. ఏం చేయమంటారు?*

'మొక్కలున్న చోట అనారోగ్యాలుండవన్నది' శాస్త్ర ఉవాచ. వరండా ముందు, వెనుక ప్రాంతాలు, మిద్దెపైన చెట్లు పెంచండి. అనారోగ్యాల తీవ్రత పెరిగితే సంబంధిత రత్నధారణ చేయండి మేలు జరుగుతుంది.

*టి.శశాంక బెంగుళూరు*

** మూలల్లో ట్యాంకులపైన లెట్రిన్లు కట్టడం పద్ధతి. మీరు కాదంటే ఎట్లా?*

ట్యాంకులలోని విష వాయువులు లెట్రిన్‌లో నిలిచిపోతాయి. కుటుంబ సమస్యల్ని ఆ విష వాయువులను పీల్చుకుంటే శ్వాసకోశ వ్యాధుల బారిన పడతారు. అందువల్ల శాస్త్రం ఒప్పుకోదు.

# సంక్షేమ పథకాల అమలుకు జిల్లా యంత్రాంగం కసరత్తు!

**జిల్లాలో వివిధ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాల గూర్చి అధికార యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. దీనిలో భాగంగా వివిధ శాఖల నేతృత్వంలో రుణాల మంజూరుకు ఒక ప్రణాళిక రూపొందించారు.**

జిల్లాలో వివిధ సంక్షేమశాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాల గురించి అధికార యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. జిల్లా కలెక్టర్ శ్రీధర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాలు ఏర్పాటుచేసి కార్యాచరణపై చర్చించారు. ఎస్సీ కార్పొరేషన్, బిసి కార్పొరేషన్, మైనార్టీ కార్పొరేషన్, ఐటిడిఏ, రాజీవ్ యువశక్తి తదితర శాఖలు 2013–14 ఆర్థిక సంవత్సరంలో వివిధ పథకాలు అమలు చేయనున్నాయి. ఇటీవల రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం సిఎం అధ్యక్షతన జరిగిన విషయం తెలిసిందే. అనంతరం జిల్లాస్థాయిలో కూడా బ్యాంకర్ల సమావేశాలు నిర్వహించి బ్యాంకు లింకేజీ రుణాలపై చర్చిస్తారు. సంక్షేమ శాఖలు నేరుగా లబ్దిదారులకు రుణాలు అందించే పథకాలు మంజూరు చేసే అవకాశం లేదు. బ్యాంకుల ద్వారానే పథకాలు మంజూరు చేసి సబ్సిడీ విడుదల చేయాల్సి వుంటుంది. ప్రతి సంవత్సరం రుణాలకు దరఖాస్తు చేసుకునే లబ్దిదారుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నా, అందుకు తగినట్లు ప్రభుత్వం నుంచి రుణాలు అందడం లేదు.

## మారిన సబ్సిడీ విధానం

గతంలో సంక్షేమ శాఖలు మంజూరు చేసిన పథకాలకు సంబంధించిన సబ్సిడీని నేరుగా బ్యాంకులకు విడుదల చేసేవారు. ప్రస్తుతం ఆన్‌లైన్ విధానం ప్రవేశపెట్టడంతో సబ్సిడీ నిధులు బ్యాంకులకు చేరడంతో జాప్యం జరుగుతోంది. లబ్దిదారుడు కోరుకొన్న యూనిట్ రుణం మంజూరు చేస్తామని బ్యాంకు అధికారి లేఖ అందించాలి. ఈ లేఖను దరఖాస్తుతో జత చేసి సంబంధితశాఖ కార్యాలయంలో సమర్పిస్తే, జిల్లా కలెక్టర్ ఆమోదం పొందిన యూనిట్‌కు మంజూరు చేస్తారు. మంజూరు ఉత్తర్వులు బ్యాంకుకు వెళ్లిన తర్వాత లబ్దిదారుడు బ్యాంకులో ఖాతా ప్రారంభించాల్సి వుంటుంది. బ్యాంకు నుంచి లబ్దిదారుని బ్యాంకు ఖాతా నెంబర్‌ను పేర్కొంటూ ప్రత్యేకంగా రూపొందించి నమూనాను పూరించి సంక్షేమశాఖ కార్యాలయానికి పంపాలి. ఆ తర్వాత అధికారులు సబ్సిడీ నగదు విడుదల కోసం ఆన్‌లైన్ ద్వారా హైదరాబాద్‌లోని రాష్ట్రశాఖ కార్యాలయానికి పంపుతారు. అక్కడ నుంచి నేరుగా లబ్దిదారుని బ్యాంకు ఖాతాకు సబ్సిడీ నగదు జమ చేయడం జరుగుతుంది. సకాలంలో నగదు చేరకపోయినా ఇక్కడ అధికారులు ఏం చేయలేని పరిస్థితి.

## ముందుకు రాని బ్యాంకులు

లబ్దిదారులకు బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేసేందుకు బ్యాంకులు ముందుకు రావడం లేదు. జిల్లాస్థాయి బ్యాంకర్ల సమావేశం నిర్వహించినప్పుడు రుణాలు మంజూరు చేస్తాయని అంగీకరించి ఆ తర్వాత చేతులెత్తేస్తున్నారు. సంక్షేమశాఖలకు సంబంధించిన నగదు వివిధ జాతీయ బ్యాంకుల్లో గతంలో డిపాజిట్ చేసేవారు. బ్యాంకుల్లో జమ చేయబడిన నగదును కొందరు అధికారులు ఇష్టానుసారంగా ఖర్చు చేస్తున్నారన్న ఆరోపణలు రావడంతో ఆన్‌లైన్ విధానం ప్రవేశపెట్టింది ప్రభుత్వం. సంక్షేమ శాఖలకు కేటాయించిన బడ్జెట్‌ను రాష్ట్ర రాజధాని నుంచి విడుదల చేస్తున్నారు. జిల్లా నుంచి ఏ మేరకు నిధులు కావాలో ప్రతిపాదనలు పంపిన తర్వాత వాటిని పరిశీలించి ఆన్‌లైన్ ద్వారా బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధానం అమల్లో వుంది. జాతీయ బ్యాంకుల్లో ప్రభుత్వ నిధులు డిపాజిట్ లేకపోవడం కారణంగా బ్యాంకు అధికారులు రుణాలు అందించేందుకు వెనుకంజ వేస్తున్నారు. ఇదే విషయాన్ని అధికారులు జిల్లాకలెక్టర్ దృష్టికి పలు దఫాలు తీసుకెళ్లినప్పుడు ఆయన బాగానే స్పందించి బ్యాంకు అధికారులు రుణాలు ఇవ్వకుంటే కేసులు నమోదు చేయాలని కోరారు.

అయినా కూడా కొన్ని బ్యాంకులకు చెందిన అధికారుల్లో మార్పు కానరావడం లేదు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అన్ని సంక్షేమశాఖలు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లబ్దిదారులను ఎంపిక చేయాలని కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారీగా నిర్వహించిన సమీక్షలో లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరపాలన్నారు. బ్యాంకులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొంటూ మంజూరు చేసిన యూనిట్లను గ్రౌండింగ్ చేసేందుకు కృషి చేయాలని కోరారు. అన్ని బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించి లక్ష్యాలను నిర్ణయించాల్సి వుంది. సమీక్షా సమావేశాలు, ముందస్తు ప్రణాళికలు రూపొందించడం, లబ్ధిదారులను ఎంపిక చేయడం, ఈ తతంగం పూర్తయ్యే నాటికి అక్టోబర్ నెల వస్తుంది. ఆ తర్వాత మంజూరు చేసి యూనిట్లకు రుణం అందించి గ్రౌండింగ్ చేయడం బ్యాంకు అధికారుల బాధ్యత.

సంక్షేమశాఖలు అమలు చేసే అన్ని పథకాలు బ్యాంకు లింకేజితో ముడిపడి వుండడంతో నిర్దేశించిన లక్ష్యాలు సాధించడం కష్టతరమని అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు. యూనిట్ విలువలో 30వేల రూపాయలు మించకుండా సబ్సిడీ విడుదల చేస్తారు. మిగిలిన మొత్తాన్ని బ్యాంకులు సమకూర్చాల్సి వుంటుంది. జిల్లా కలెక్టర్, జిల్లా మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలు సమీక్ష సమావేశంలో ఆమోదించిన తీర్మానాలు ఏ మేరకు అమలు చేస్తారో వేచి చూడాలి.

---

**ప్రక్షాళన మొదలు**

● **జిల్లా వైద్య ఆరోగ్య శాఖ**

# కార్యాలయం ప్రక్షాళనకు శ్రీకారం!

**అవినీతి అక్రమాల బాట నడుస్తున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం రూపురేఖలు మార్చను కొత్తగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సుధాకర్ నడుం బిగించారు. సిబ్బందిపై పట్టు బిగించి మామూళ్ల వసూళ్లకు సుధాకర్ ఈ పనికి ఉపక్రమించారని కొందరంటుండగా తాను మాత్రం ప్రక్షాళన వైపున నిలబడతానంటున్నాడు డిఎంఅండ్‌హెచ్ఓ.**

అవినీతి, అక్రమాలకు నిలయంగా మారిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. ఇటీవల ఆ శాఖ ఉన్న తాధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ జి.సుధాకర్ తొలిదశలో డిప్యుటేషన్లు రద్దుచేస్తూ సిబ్బందిని వెనక్కు పంపారు. గతంలో జిల్లా అధికారిగా పనిచేసిన డాక్టర్ మాశిలామణి విచ్చలవిడిగా ఎటువంటి నోట్ ఫైల్ లేకుండానే సిబ్బందిని డిప్యుటేషన్లపై నియమించారు. డిప్యుటేషన్లకు సంబంధించి జిల్లా కార్యాలయంలో ఒక ఫైలు కూడా ప్రస్తుతం అందుబాటులో లేకుండా పోయింది. మాశిలామణి పదవీ విరమణకు మూడు రోజుల ముందు అవినీతి నిరోధక శాఖ అధికారులు కార్యాలయంపై దాడులు జరిపి కీలకమైన ఫైళ్లను స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.

అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిగా వున్న సుధాకర్‌కు జిల్లా అధికారిగా అదనపు బాధ్యతలు ప్రభుత్వం అప్పగించింది. బాధ్యతలు తీసుకున్న 15 రోజులలో కార్యాలయంలో అన్ని విభాగాలను ఆకస్మిక తనిఖీలు చేసి సిబ్బంది పనితీరు మార్చుచేయాలని హెచ్చరికలు చేశారు. కార్యాలయంలో వసూల్ రాజాలుగా పేరొందిన ఇద్దరు ఉద్యోగులను వేరే విభాగాలకు బదలీచేసే దిశగా ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. తొలుత కార్యాలయంలోని సిబ్బంది పనితీరును మెరుగుపరిచి ఆ తర్వాత జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహించే వైద్యులు, సిబ్బంది పనితీరుపై దృష్టిసారించాలన్న ఆలోచనతో వున్నారు. అలాగే నిర్ణీత సమయానికి కార్యాలయానికి రాని సిబ్బంది హాజరు పట్టీలో గైర్హాజరైనట్లు నమోదుచేసి ఆ రోజు వేతనం నిలిపివేసే విధంగా చర్యలు చేపట్టారు.

జిల్లా శాఖ కార్యాలయంలో ఎన్సీడి, ఇమ్యూనైజేషన్, ప్రచార శాఖ, జాతీయ గ్రామీణ ఆరోగ్యమిషన్, ఎయిడ్స్, హెచ్ఐవి నియంత్రణ విభాగాలు వున్నాయి. ఈ ఐదు విభాగాల అధిపతులతో సమన్వయం చేసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో మంజూరైన పథకాలను అమలు చేసేందుకు కృషి చేస్తున్నారు. జిల్లాలో ఏర్పాటుచేసిన 18 కస్టర్ల పనితీరును పర్యవేక్షించేందుకు ప్రత్యేకాధికారులను నియమించారు. ఒక్కో అధికారికి మూడు క్లస్టర్లను కేటాయించి తనిఖీలుచేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. మాశిలామణి హయాంలో ఎసిబి అధికారులు దాడులు చేయడం, కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధికారి విధి నిర్వహణలో కఠినంగా వ్యవహరిస్తుండడంతో ఇప్పటివరకు ఇష్టానుసారంగా వ్యవహరించిన ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది.

రాజకీయ సిఫార్సులతో ప్రైవేటు వ్యక్తులు కార్యాలయంలో ప్రవేశించి పైరవీలు చేయించుకుంటున్న దానిపై నిఘా పెట్టనున్నారు. ఇందుకు అడ్డుకట్ట వేయాలని భావిస్తున్నారు. ప్రభుత్వం అనుమతితో కార్యాలయంలోని ప్రధాన విభాగాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయించాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. జిల్లాస్థాయి అధికారి ప్రతి రోజు ఆరోగ్య కేంద్రాల తనిఖీలకు వెళ్లాల్సి వున్నందున కార్యాలయ సిబ్బంది విధులకు డుమ్మా కొట్టేవారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుంటే హాజరు పట్టికకు బదులు బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రతిపాదనలు తయారు చేస్తున్నారు. డిఎంఅండ్‌హెచ్ఓను కలిసేందుకు బయట ప్రాంతాల్లో పనిచేసే సిబ్బంది విధులకు డుమ్మా కొట్టి నగరానికి వచ్చేవారు, ఇక నుంచి అధికారిని కలవాలంటే సెలవుపెట్టి రావాలని, లేదా సంబంధిత వైద్యుడి నుంచి అనుమతి పొంది రావాలని సూచించారు.

తొలి ప్రయత్నంగా డిప్యుటేషన్లు రద్దుచేస్తూ ఆదేశాలు జారీ చేయడంలో వేలాది రూపాయలు లంచంగా ఇచ్చిన సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మారుమూల ప్రాంతాల్లో విధులు నిర్వహించాల్సిన వారు లంచం ముట్టజెప్పి పట్టణ ప్రాంతాల్లో డిప్యుటేషన్ వేయించుకున్నారు. మొత్తంమీద కొత్త డిఎంఅండ్‌హెచ్ఓ వైద్య ఆరోగ్య శాఖ ప్రక్షాళనకు పూనుకోవడం అభినందనీయం.

# ఆకట్టుకోని పవిత్ర!



✍ అల్లూరు రహీం

70 సినిమాలకు మాటలు వ్రాసిన అనుభవజ్ఞుడైన రచయిత జనార్దన మహర్షి ఈ మధ్య దర్శకునిగా మారారు. దేవస్థానం వంటి క్లీన్ పిక్చర్ తీశారు. అటువంటి దర్శకుడు యూటర్న్ తీసుకొని పవిత్రలాంటి వివాదాస్పద చిత్ర నిర్మాణానికి పూనుకొన్నాడు. ఈ చిత్రంలో కథానాయిక వేశ్య. ఈ పాత్రను శ్రియ పోషించింది. మన సమాజంలో పవిత్రలాంటి అమ్మాయిలు కొందరు ఉన్నారు. వాళ్ల కథే తనకు స్ఫూర్తినింపిందంటున్నాడు దర్శకుడు. అదీగాక దర్శకుడికి 20 ఏళ్ల క్రితం జరిగిన ఓ సంఘటన కూడా పవిత్ర సినిమా తీయను పురిగొల్పిందన్నాడు. పరాయి దేశంలో ఓ రాజకీయ నాయకుడు తన ఎదురుగా ఉన్న వ్యభిచారిణిని చూసి నేను వేదికపై ఎక్కనని చెప్పి వెళ్లి పోయాడట. అప్పుడు వ్యభిచారిణిగా ముద్రపడిన ఆమె ఆ రాజకీయ నాయకుని పైనే ఎన్నికల్లో పోటీచేసి గెలిచిందట. ఈ నేపథ్యంలోనే దర్శకుడు పవిత్ర సినిమా కథ వ్రాసుకొన్నాడు. కానీ సినిమాలో మాటలపై పెట్టిన శ్రద్ధ స్క్రీన్‌ప్లే పెట్టకపోవడం, వినోదాత్మక సన్నివేశాలు కరువవ్వడంతో పవిత్ర సినిమా బలహీనపడి పోయింది. ఈ చిత్రానికి కమర్షియల్ హంగులద్దను సుకుమార రారా పల్లవితో మొదలయ్యే పాటలో శ్రియ, రారా పాటలో ఇద్దరు ఐటమ్ భామలను బోల్డ్‌గా చూపినా ప్రయోజనం లేకుండా పోయింది. ఈ మధ్య విడుదలైన వేదం సినిమాలో అనుష్క పాత్రతో పోలిస్తే శ్రియ పాత్ర పవిత్రలో బలహీనమనే చెప్పాలి. కెరీర్‌లో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న శ్రియకు పవిత్ర సినిమా దేనికీ ఉపయోగపడలేదనే చెప్పాలి. దర్శకుడే వ్రాసిన నేను దేహాన్ని అమ్ముకొని బతుకుతాను... నాయకులు దేశాన్ని అమ్ముకొంటున్నారు. నాయకులకు మసాజ్‌లు తప్ప మెసేజ్‌లు నచ్చవు. జోక్ చేయడానికి ఇది అసెంబ్లీ కాదు. శీలం జోలికి వస్తే స్త్రీ సిఎం కన్నా పవర్‌ఫుల్. పెళ్లి చేసుకున్న ఆడవాళ్లు సుఖంగా లేరు. పాపులర్... ప్రాపర్‌కు 15 నిమిషాలు చాలు డైలాగులు ఆలోచింపజేస్తాయి.

చిత్ర సమీక్ష

చిత్ర కథలోనికి వెళ్తే పవిత్ర(శ్రియ) సంగమానికి లక్ష రూపాయలు వసూలు చేసే ఖరీదైన వేశ్య. ఆమె వయసులోకి వచ్చాక తండ్రి దివాలా తీయడం, తల్లికి క్యాన్సర్ రావడంతో మార్గాంతరం లేక వేశ్యావృత్తిని ఎంచుకొంటుంది. తాను సంపాదించిన డబ్బును సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు చేస్తుంటుంది. సుదర్శన్(సాయికుమార్) ఎమ్మెల్యే. పవిత్ర పొందుకోరి వచ్చి ఆమెలోని నిఖార్సుతనానికి ముగ్ధుడవుతాడు. మాడలింగ్ ప్రపంచంలో ఉండే మహిళలను బ్లాక్‌మెయిల్ చేసే ఫోటోగ్రాఫర్ శివ(శివాజీ) చేతుల్లో మోసపోయిన ఓ యువతికి పవిత్ర చేయూతగా నిలుస్తుంది. అతని బాధితులందరినీ పోగేసి తెలివిగా ఓ పథకం పన్ని అతడ్ని జైలుపాలయ్యేలా చేస్తుంది. తన నియోజకవర్గంలో తనకు పలుకుబడి తగ్గిందని సర్వే ద్వారా తెలుసుకున్న సుదర్శన్ తన కుమారుడు మున్నా(కౌశిక్)ను రాజకీయాల్లో దింపాలనుకొంటాడు. తల్లి(రోజా) చాటున పెరిగే ఇతనిని అనుచరుడు ఇచ్చే సలహాతో పవిత్ర వద్దకు ఒకరాత్రి పంపిస్తాడు. పవిత్ర పరిష్వంగన బాగా నచ్చడంతో ఆమెను పెళ్లి చేసుకొంటానని హఠం పడుతాడు మున్నా. జనాభిమానం కోసం పవిత్రతో కుమారుని పెళ్లిచేసే సుదర్శన్ వాళ్లను యాక్సిడెంట్‌లో చంపాలనుకొంటాడు. కానీ అనూహ్యంగా గుండెపోటుకు గురై చనిపోతాడు. మామ స్థానంలో రాజకీయాల్లోకి వచ్చే పవిత్ర బంపర్ మెజార్టీతో గెలుస్తుంది. మంత్రి పదవి కూడా చేపట్టే అవకాశం వచ్చిన తరుణంలో పవిత్ర బాధితుడు శివ జైలు నుంచి వచ్చి ఎమ్మెల్యేల సమావేశంలో వున్న పవిత్రను తుపాకీతో కాల్చేస్తాడు. కానీ తాను పాపిని, చిరాయువు ఉంటుందని బతికి బట్టకట్టి మహిళా సంరక్షణ శాఖ మంత్రి అవుతుంది. ఆమె పార్లమెంటు స్థాయికి ఎదగాలని తెరపై చూపిస్తుండగా చిత్రం ముగుస్తుంది. దేహ శుద్ధి కంటే ఆత్మశుద్ధి ముఖ్యమని చెప్పే యత్నంలో పవిత్ర చిత్రం చతికిలబడిందనే చెప్పొచ్చు.

## సత్తా నిరూపించాయి!



హీరోయిన్ ఛార్మి చిత్ర పరిశ్రమలో ప్రవేశించి పన్నెండేళ్లయ్యింది. ఈ విషయాన్నే ఆమెను అడిగితే సమాధానంగా నాకు నమ్మబుద్ధి కావడం లేదు. హీరోయిన్ సినీ జీవితం పరిధి చాలా తక్కువని చెబుతుంటారు. కానీ ఆ మాట అబద్ధం అని నేను నిరూపించాను. 2001 మే నెలలో నీతోడు కావాలి చిత్రంతో పరిశ్రమలో ప్రవేశించాను. అప్పటి నుండి తీరికలేకుండా పని చేస్తున్నాను. కమర్షియల్ హీరోయిన్‌ను అని ఇప్పుడు నేను కొత్తగా నిరూపించుకోవాల్సిన అవసరమేమీ లేదు. ఈ విషయాన్ని గుర్తు చేయడానికి నాకు ఒక్క పాట చాలు. ఢమరుకంలో సక్కుబాయ్... గరమ్‌ఛాయ్, నాయక్‌లో యవ్వారమంటే ఏలూరే పాటలు నేనేంటో నిరూపించాయి. ఛార్మి పనైపోయిందన్న వాళ్ల నోళ్లు మూతపడేలా చేశాయంది.

## పూరి చేతికి గొల్లభామ



హీరో రామ్‌చరణ్‌ని చిరుతగా చూపించి తొలి అడుగులోనే విజయం సాధించేలా చేశాడు దర్శకుడు పూరి జగన్నాధ్. ఇప్పుడు పూరి జగన్నాధ్ చేతుల మీదుగా మరో నటవారసుడు రాబోతున్నాడు. నాగబాబు తనయుడు వరుణ్‌తేజ్ తెరంగేట్రం చేయబోతున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం పేరు గొల్లభామ. దీనికి శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వం వహిస్తారని గతంలో వార్తలు వచ్చాయి. అయితే పూరి జగన్నాధ్ సినిమాతో తెరపైకి తీసుకరావాలని మెగా కుటుంబం నిర్ణయించినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన కథా చర్చలు జరుగుతున్నాయి.



## మహేష్‌బాబు ఆగడు!

దూకుడు సినిమాలో శ్రీనువైట్ల దర్శకత్వ ప్రతిభ హీరో మహేష్ బాబు నటనా చాతుర్యం ఆ సినిమాను బాక్సాఫీసు విజేతగా నిలిపాయి. మహేష్‌బాబుకు ఉత్తమ నటుడిగా నంది పురస్కారం కూడా దక్కింది. ఇప్పుడు వీరిద్దరి కలయికలో మరో చిత్రం సెట్స్‌పైకి వెళ్లబోతుంది. అదే... ఆగడు. 14 ఫ్రేమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈ చిత్రాన్ని తెరకెక్కించనుంది. ఇప్పటికీ స్క్రిప్ట్‌వర్కు సిద్ధమైంది. ఆగష్టులో సెట్స్‌పైకి వెళ్లనుంది. ప్రస్తుతం సుకుమార్ దర్శకత్వంలో మహేష్ నటిస్తున్నాడు. ఆగష్టు కల్లా ఈ సినిమా పూర్తవుతుంది. వెంటనే ఆగడు మొదలవుతుంది. హీరోయిన్‌గా హిందీ నటి పరిణీతి చోప్రా పేరు పరిశీలిస్తున్నట్లు తెలిసింది.

## సినిమానే ధ్యాస!



నువ్విలాతో తెలుగు తెరకు పరిచయమైన హీరోయిన్ యామీ గౌతమ్ తర్వాత హిందీలో విక్కీడోనర్ సినిమా చేసింది. ఈ సినిమా విజయవంతం కావడంతో ఆమెకు మంచి పేరొచ్చింది. ప్రస్తుతం నితిన్ హీరోగా తయారవుతున్న కొరియర్ బాయ్ కళ్యాణ్ సినిమాలో నటిస్తుంది. షూటింగ్ గ్యాప్‌లో పిచ్చాపాటీగా మాట్లాడుతూ హీరోయిన్‌ని అవుతానని కలలో కూడా అనుకోలేదు. కనీసం ఊహించుకోవడానికి కూడా నాకు చిత్ర పరిశ్రమలో తెలిసినవాళ్లు ఎవ్వరూ లేరు. ఇంకో విషయమేమిటంటే నాకు చాలా సిగ్గు. స్టేజిపై నిలుచుని నలుగురి ముందు మాట్లాడే ధైర్యం కూడా లేదు. స్కూల్లో వేదికపైకి ఎక్కి రైమ్స్ చెప్పాలన్నా... వెనుక నుంచి నలుగురు ముందుకు తోస్తే కానీ వెళ్లేదాన్ని కాదు. నేను హీరోయిన్‌ను కావడం చూసి మా అమ్మ, నాన్నలు ఆశ్చర్యపోయారు. ఇప్పుడు నాకు సినిమానే ధ్యాస... శ్వాస. సినిమా నుంచి నన్ను విడదీసుకోలేనంత అనుబంధం పెరిగిపోయిందంది.

## సోనాక్షికి సల్మాన్ పాఠాలు



బాలీవుడ్‌లో తొలి అడుగులు వేసే హీరోయిన్లకు అండగా నిలిచి వారి కెరీర్‌ని తీర్చిదిద్దే హీరోగా సల్మాన్‌ఖాన్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. హీరోయిన్ సోనాక్షిసిన్హా దబాంగ్ చిత్రంలో సల్మాన్ సరసన నటించింది. ఆ సినిమా సూపర్‌హిట్ కావడంతో సల్మాన్ ఆమెకు గాడ్‌ఫాదరయ్యారు. సల్మాన్‌లో మంచి చిత్రకారుడు దాగి ఉన్నాడు. తీరిక చిక్కినప్పుడల్లా కుంచె పట్టుకొని చిత్రాలు గీస్తుంటాడు. వాటిని ఎగ్జిబిషన్‌గా పెట్టి అమ్మి ఆ డబ్బు సేవాకార్యక్రమాలకు వినియోగిస్తాడు. సోనాక్షికి కూడా చిత్రలేఖనం అంటే ఇష్టం. అయితే ఈ కళలో ప్రావీణ్యం సంపాదించను సల్మాన్ సలహాలు తీసుకొంటుంది. త్వరలో తాను పెయింటింగ్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తానంది.



# డిఎస్పీలలో నెల్లూరు రూరల్ డిఎస్పీ తీరు వేరయా!

● ప్రజల్లో చైత్యనం కోసం తనవంతు కృషి చేస్తున్న అధికారి.

నేరాల నియంత్రణ కోసం ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు నెల్లూరు రూరల్ డిఎస్పీ బాలవెంకటేశ్వరరావు కృషి చేస్తున్నారు. ప్రధానంగా కులవివక్ష, మానవ సంబంధాలపై దృష్టి సారించి గ్రామాల్లోని ప్రజలను మమేకంచేసి చట్టాలపై అవగాహన కల్పిస్తున్నారు. డిఎస్పీ స్థాయి అధికారి కీలకమైన నేరాలు జరిగినప్పుడు గ్రామాలకు వెళ్తుంటారు. మిగిలిన కేసుల్లో సిఐ, ఎస్ఐలకు కేసు దర్యాప్తుకు సంబంధించి ఆదేశాలిస్తుంటారు. కానీ నెల్లూరు రూరల్ డిఎస్పీ ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తూ ప్రతిరోజూ ఏదో ఒక పోలీస్ స్టేషన్‌ను తనిఖీచేసి కేసుల పురోగతిపై సమీక్షిస్తుంటారు. అంతే కాకుండా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో కుల వివక్ష, కుటుంబ సంబంధాలు దెబ్బతినే విధంగా ఏదైనా నేరం జరిగినప్పుడు వెంటనే స్పందించి ఆయా గ్రామాలకు వెళ్లి గ్రామస్తులతో చర్చిస్తుంటారు. నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించడం తోపాటు అంతరించి పోతున్న మానవ సంబంధాల విలువల గురించి గ్రామస్తులకు వివరిస్తున్నారు. దగదర్తి మండలంలో ఒక కుల దూషణ కేసుకు సంబంధించి ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదులు చేసుకున్నారు. ఫిర్యాదు అందిన వెంటనే అక్కడకు వెళ్లిన డిఎస్పీ ఇరువర్గాలతో సమావేశం జరిపి గ్రామంలో శాంతియుతంగా అందరూ జీవించే విధంగా ఒక కమిటీని ఏర్పాటుచేశారు. అప్పట్నుంచి ఆ గ్రామంలో ఎటువంటి వివాదాలు చోటుచేసుకోకుండా అన్ని వర్గాలకు చెందిన వారు జీవనం సాగిస్తున్నారు. గత వారంలో తోటపల్లి గూడూరు మండలం కొత్తపాళెం గ్రామంలో కన్నతల్లిని ఆస్తికోసం తనయుడు కిరాతకంగా హత్య చేసిన సంగతి తెలిసిందే. హత్య జరిగిన సమాచారం అందిన వెంటనే రూరల్ డిఎస్పీ కొత్తపాళెం గ్రామానికి చేరుకుని పూర్తి వివరాలు సేకరించారు. కేవలం ఆస్తికోసం కన్న తల్లిని హత్య చేయడం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హతురాలికి శవపరీక్ష నిర్వహించిన అనంతరం ఆమె అంత్యక్రియల్లో కూడా పాల్గొన్నారాయన. కొత్తపాళెం గ్రామంలో సమావేశం ఏర్పాటుచేసి తల్లితండ్రులను బిడ్డలు ప్రేమానురాగాలతో ఏవిధంగా చూసుకోవాలన్న దాని గురించి వివరించారు. వృద్ధాప్యంలో తల్లితండ్రులను నిర్లక్ష్యం చేస్తే అటువంటి వారిని కఠినంగా శిక్షించేందుకు చట్టం వుందని గుర్తు చేశారు. మృతి చెందిన రమణమ్మ విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేసేందుకు స్థానికులు అంగీకరిస్తే సగం ఖర్చును తాను భరిస్తానని హామీ ఇచ్చారు. డిఎస్పీ ఈ హామీ ఇవ్వడంతో గ్రామస్తుల్లో పోలీసు శాఖలో ఇలాంటి అధికారి కూడా వుంటారా? అన్న చర్చ జరిగింది. ఏదైనా కేసు నిమిత్తం ఎస్ఐ, సిఐలను కలవాలంటే బాధితులు భయపడుతుంటారు. కానీ రూరల్ డిఎస్పీని మాత్రం ఎటువంటి భయం లేకుండా నేరుగా కలిసేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఏ ప్రాంతం నుంచి బాధితులు ఫోన్‌చేసినా వెంటనే స్పందించి సమాధానం చెబుతుంటారు.

● డిగ్రీ ఫలితాల్లో

# మోతమోగించిన చంద్రారెడ్డి కాలేజి!

ఇటీవల ప్రకటించిన విక్రమసింహపురి యూనివర్శిటీ డిగ్రీ ఫలితాల్లో నెల్లూరు ముత్తుకూరు బస్టాండ్ వద్దగల శ్రీ చంద్రారెడ్డి డిగ్రీ కాలేజి విద్యార్థులు ర్యాంకుల మోత మ్రోగించారు. బికాం రెండవ సంవత్సరం ఫలితాల్లో ఐ.అనూష 96 శాతం మార్కులతో యూనివర్శిటీ ప్రథమురాలుగా నిలిచింది. అదేవిధంగా బిఎస్సీ రెండవ సంవత్సరం ఎంఇసిఎస్ గ్రూప్‌లో ఇద్దరు విద్యార్థులు ఎస్.నటరాజ్, ఎం.సౌజన్య 97.5 శాతం మార్కులతో ప్రథములుగా నిలిచారు. బిఎస్సీ ప్రథమ సంవత్సరం ఎంఎస్‌సిఎస్ విద్యార్థిని 98.22 మార్కులతో యూనివర్శిటీ ఫస్ట్‌గా నిలిచింది. ఈ సందర్భంగా కాలేజి కరస్పాండెంట్ కె.ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ 95 శాతానికి పైగా మార్కులు 20 మంది, 90 శాతానికి పైగా మార్కులు 85 మంది విద్యార్థులు సాధించారన్నారు. ఈ సంవత్సరం ఐసెట్ ఫలితాల్లో తమ విద్యార్థి డి.పెంచలకుమార్‌కు రాష్ట్రస్థాయిలో వందవ ర్యాంకు వచ్చిందన్నారు. అదే విధంగా డి.పెంచలకుమార్, ఎం.వెంకటేష్ అనే విద్యార్థులు టిసిఎస్ కంపెనీ క్యాంపస్ సెలక్షన్స్‌లో సెలెక్ట్ అయ్యారని తెలిపారు. అదేవిధంగా పి.ఎస్.యూ పిజిసెట్‌లో వి.నాగప్రత్యూష కెమిస్ట్రీలో ఐదవ ర్యాంకు సాధించిందన్నారు. తమ కళాశాలలో చేరిన విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు ప్రతాప్‌కుమార్‌రెడ్డి.



మంచి మార్కులు సాధించిన విద్యార్థులతో కరస్పాండెంట్ ప్రతాప్‌కుమార్‌రెడ్డి.

● వాకర్స్ అసోసియేషన్

# వేసవి శిక్షణా శిబిరం విజయవంతం!



పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న ఎఎస్పీ ఐఆర్ఎస్ మూర్తి.

ఏసి సుబ్బారెడ్డి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ నేతృత్వంలో వేసవి శిక్షణా శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులందరికీ మే 1వ తేది నుంచి 31వ తేదీ వరకు చేపట్టిన పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. మే 1వ తేది అదనపు జాయింట్ కలెక్టర్ సి.హెచ్.పెంచలరెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 31వ తేది ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎఎస్పీ ఐఆర్ఎస్ మూర్తి మాట్లాడుతూ వేసవి క్రీడా శిక్షణా శిబిరానికి విచ్చేసిన విద్యార్థులకు పౌష్టికాహారం పంపిణీ చేయడం అభినందనీయం. భవిష్యత్తులో ఈ విద్యార్థులంతా ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.రాఘవేంద్రశెట్టి మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా అప్రతిహతంగా జరుగుతున్న ఈ కార్యక్రమానికి ఏడాదికి లక్షా 50వేల రూపాయలు ఖర్చు పెడుతున్నామన్నారు. సంఘం కార్యదర్శి నలుబోలు బలరామయ్య నాయుడు, కోశాధికారి స్వర్ణరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్రం - విచిత్రం - చిత్రాతిచిత్రం

## సిద్ధార్ధ, యదార్ధ, ప్రసాద, పదార్ధ, పదార్థాలు

**చిత్రమేమిటంటే** అనేక మహమ్మదీయ దేశాల వరుసలోనున్న యూదుల ఇజ్రేయిల్ దేశ రాజధాని జెరూసలేం నగరంలో పుట్టిన క్రైస్తవమతం, అమెరికా, ఆస్ట్రేలియా పాశ్చాత్యదేశాల నుండి మరింకెన్నో దేశాలకు వలస పోయింది. విచిత్రమేమిటంటే మన దేశంలో పుట్టిన బౌద్ధమతం, చైనా, జపాన్, శ్రీలంక లాంటి మరెన్నో దేశాల్లో ప్రాచుర్యం పొందింది. "పొరిగింటి పుల్ల కూర రుచి" అని మన పెద్దలు ఊరకనే అన్నారా? మన దేశంలో ప్రాచీనంగా ఉన్న హైందవ మతం, మన దేశం నుండి ఎక్కడికీ పోకుండా ఇక్కడే స్థిమితంగా స్థిరపడి వుంది. 150 కోట్ల జనాభాలో 120 కోట్ల హిందువులు, మిగతా మతాలు 30 కోట్లున్నా అందరూ సఖ్యతతోనే మసులుతున్నారు. అనాదిగా అప్పుడప్పుడూ కొందరి స్వార్థంతో ప్రాంతాల పుచ్చు, మతాల చిచ్చు, కులాల రొచ్చు పెచ్చుపెరిగేట్లు చేయతలంచినా, చివరకు ధర్మం ముందు అట్టి అధికారాపేక్షాపరులు తలవంచక తప్పడం లేదు.

అయినా మన గ్రంధాల్లోనే కాదు బైబిల్, ఖురాన్ మత గ్రంధాల్లో ఉండేది కూడా సస్య సుగంధమే (మంచి లక్షణాల సువాసనాఘ్రాణిత సుభాషిత, భూషణకర భాషణాలే). బౌద్దులైనా, జైనులైనా, సిక్కులైనా అందరూ కలసి మెలసి మనుగడ సాగిస్తున్న మన దేశ సంస్కారానికి నా నమస్కారం.

శివునికి సిద్దార్దుడనే పేరుంది. ఆయనకు కూడా అష్ట భైరవావతారాలున్నాయి. అందులో "కాల భైరవ" అవతారం అత్యంత శ్రేష్టమైనదట. అట్టి కాలభైరవ విగ్రహం మన దేశంలోని మధ్యప్రదేశ్‌లో ఉజ్జయిని నగరంలో వుంది. మరి మధ్యప్రదేశ్ రాష్ట్రాన్ని కూడా మన రాష్ట్రంలో తన ప్రాంతాన ప్రముఖ సచివునిగా దలచిన ముక్కంటిలాంటి వాడక్కడ దాన్నీ చీల్చాడేమో తెలియదు. అక్కడి భైరవావతార విగ్రహ రూపంలో కొలువుదీరిన భోళాశంకరునికి భక్తులు నివేదించే పదార్ధాలకు ముందు ఓ నిగమ నియమం గూర్చి తెల్సుకుందాం.

**విచిత్రం ఏమిటంటే** అసలు భృగునికి(శివునికి) బ్రహ్మర్షి భృగుని శాపం ఒకటుంది.(బ్రహ్మకు భూలోకాన "ఆలయం ఉండకుండుగాక" అని ఆ మహర్షిచే శాపమున్నట్లుగా) అదేమిటంటే శివునికి ఇల(భూతలంపై)లో నైవేద్యమే ఉండకూడదనే శాస్త్ర శాస్తం(ఇతిహాసపరమైన ఆ తాపసి శాపం). అదేగాక ఎవళ్ళైనా క్షేత్రజ్ఞులను (ద్రైవాలను) ఏ క్షేత్రంలోనైనా క్ష్వేడ, క్షప, క్షత) క్షీర, క్షర, క్షతజ, క్షపాకరాదులతో తమ క్షేమార్థం, క్షోభితంచేసి నివేదించి అర్చిస్తారు గానీ(జిల్లేడు పుష్పం, పసుపు, పైకం, పాలు, నీరు, రుధిరం, కర్పూరం) క్షారాన్ని నైవేద్యంగా కాలభైరవేశ్వర విగ్రహ వక్త్రం(నోరు) గుండా పోస్తారా?! క్షారమనగా సారాయి.(బెల్లం, వెలిగారం, అమ్మోనియంలాంటి వాటిని మత్తు పదార్ధంతో కలిపి బట్టీలో కాచి తయారు చేసేదన్నమాట). ఈ వింత తంతు ఉజ్జయినిలో అను నిత్యకృత్యం.(ఉజ్జ అనగా ఊహ) అది అపోహకాదు, యదార్ధం. అక్కడి వారి నమ్మకం అది. ఈ నమ్మకాన్ని వమ్ముగా భావించడం తప్పు. గమ్ముగా ఉండడమే ఒప్పు.

**చిత్రాతి విచిత్రమేమిటంటే** ఇలా ద్రమ్ములకొద్దీ(స్తోమతను బట్టి బాటిళ్లతో, లీటర్ల కొద్దీ) అనుదినం భక్తులు పోసే మద్యం(ఏడాదికెన్ని టి.యం.సిలో లెక్కగట్టలేం గాని) ఎటు బోతున్నట్లు? దీనిపై ఆంగ్లేయులు అనేక సంవత్సరాలు ఆరాతీసినా అంతుబట్టక ఆపేశారు. స్వర్గీయ ఇందిరమ్మ మన ప్రధానిగా ఉన్నప్పుడు అప్పటికున్న టెక్నాలజీతో, కొందరు ఇంజనీర్ లెవల్ వ్యక్తుల్ని నియమించింది. ఆ మర్మాన్ని కనుగొనమని. కానీ వారు కూడా అది 'కల్ల'(అబద్ధం) కాదని తేల్చినారే తప్ప వారి వల్ల కూడా కాలేదు. ఇప్పటికీ అది **"?"** మార్కే **శివ మహిమా, మజాకా?!**

పదుగురు కలిసి పెట్టుబడి పెట్టి, పలుకుబడి గల వారిని పట్టి అక్కడ బట్టీ పెట్టుకోగల్గితే **నెలకు కోట్లే. అయినా నా పిచ్చిగానీ, అక్కడి రాజకీయ ఒజ్జలు,** వారికి వున్న వేల కోట్లు చాలవన్నట్లు ఇంకా **బొజ్జలు** నింపుకునేందుకు **బినామీ పేర్లతో** ఎన్ని **కొట్లు పెట్టి కోట్లు** వెనకేసుకుంటున్నారో? **మన దాకా రానిస్తారా?**




డా॥పెళ్లకూరు జె.పి.రెడ్డి MBBS., FSI, FIC, (USA)
చర్మ&సెక్స్ స్పెషలిస్ట్, రైలుకట్టవీధి, పొగతోట, నెల్లూరు.
Ph : 0861 - 2329559 & 2333666

## అసెంబ్లీ అభాసుపాలు

మొదటి పేజీ కొరవ

కొన్ని సంవత్సరాలుగా ప్రశ్నోత్తరాల సమయమే లేకుండా పోయింది. ఎమ్మెల్యేలు ప్రశ్నలు అడగడం మానేశారు. ఒకవేళ అడిగినా, వ్రాత పూర్వకంగా ఏదో ఒక సమాధానం చెప్పి సరిపెడుతున్నారు అధికారులు. దానితో ఎమ్మెల్యేలకు కూడా విలువ లేకుండా పోతున్నది.

ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు ఈ సమావేశాల సమయంలో విదేశీ పర్యటన పెట్టుకొన్నాడు. గత నెలలో జరిగిన బడ్జెట్ సమావేశాల సమయంలో ఆయన పాదయాత్రలో వుండినాడు. అంటే ప్రతిపక్ష నేతకు శాసనసభ మీద పెద్ద పట్టింపు లేదని అర్థం. ఇక పాలక పక్షం సంగతి చెప్పనే అవసరం లేదు. సభ జరగకపోవడమే వారికి కావల్సింది. పాత కాలంలో ఏడాదికి కనీసం వంద రోజుల పాటు సభా సమావేశాలు జరిగాయి. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వాటిని 60 నుంచి 50 రోజులకు కుదించాడు. ఇప్పుడు కేవలం మొక్కుబడిగా జరుపుతున్నారు. ఆరు నెలలకొకసారి సమావేశం జరపడం రాజ్యాంగ నిబంధన కాబట్టి సమావేశాలు పిలవక తప్పడం లేదు.

నిజం చెప్పాలంటే ప్రస్తుతం శాసనసభ సమావేశాలు కేవలం పైరవీకారుల కోసం జరుగుతున్నట్లుగా వుంది. సభ జరిగే సమయంలో ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు ఒక చోట దొరుకుతారు కాబట్టి, పైరవీకారులకు పని సులువు. అంతకు మించి ఈ సమావేశాల వల్ల మరొక ప్రయోజనం కన్పించడం లేదు. రాజకీయ పార్టీలన్నీ సభ లోపల కంటే సభ బయట విన్యాసాలు చేయడానికే ప్రాధాన్యత ఇస్తున్నాయి. ధర్నాలు, ఆందోళనలు, దీక్షలు, మీడియా పాయింట్ వద్ద తిట్లు శాపనార్థాలతో పొద్దు పుస్తున్నారు ఎమ్మెల్యేలు. ఒక్క మాటలో చెప్పాలంటే రాజకీయ పార్టీలన్నీ కలిసి ప్రజాస్వామ్యాన్ని నట్ట నడి వీధిలో పీక పిసికి చంపుతున్నాయి. ప్రజల ఆశలను, ఆకాంక్షలను, ప్రజల పట్ల తమ బాధ్యతను నలిపి నాశనం చేస్తున్నాయి. ఒక రోజు రెండు రోజులు కాదు. ఎన్నేళ్లపాటు ఎన్నెన్నిసార్లు సభ సమావేశమైనా తీరు మాత్రం మారడం లేదు. ఈ ధోరణికి స్వస్తి పలకకుంటే శాసనసభ అస్థిత్వమే కోల్పోతుంది.

రాజకీయ పార్టీలు, ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడు, ప్రజాస్వామ్యం పట్ల ఇంకా ఎంతో కొంత నమ్మకం కల్గిన జయప్రకాష్ నారాయణ్ వంటి ఎమ్మెల్యేలు కలగలిసి ఈ దుష్ట సాంప్రదాయాన్ని నిర్మూలించడానికి ప్రయత్నం జరపడం అవసరం. స్పీకర్ నాదెండ్ల మనోహర్ అందుకు చొరవ చూపడం అవసరం. అది ఆయన బాధ్యత కూడా. గొడవలు, గోలలు, గలాటాలు ఎన్ని వున్నా కనీసం ప్రశ్నోత్తరాల సమయం వరకైనా అన్ని రాజకీయ పార్టీలూ స్పీకర్‌కు సహకరించగలిగితే కొంతలో కొంత సభ ప్రయోజనం ప్రజలకు సిద్ధిస్తుంది. తెలంగాణ రావణ కాష్టం రగిలిస్తూ పబ్బం గడుపుకొంటున్న టిఆర్ఎస్ వంటివారు కలిసి రాకపోతే వారిని సభ నుంచి బహిష్కరించడమే మార్గం. వారి చవకబారు ఆందోళనకు జడిసి మొత్తం శాసనసభ ప్రయోజనాలనే కాలరాయడం ప్రజాస్వామ్యం అన్పించుకోదు.

## దాసరికి చెరసాల తప్పదా?

9వ పేజీ కొరవ

రోజులుగా సాక్షి పత్రిక దాసరిని వెనకేసుకొని వస్తూ వార్తలు వ్రాస్తున్నది. ఇదిట్లా వుంటే సినీ నటుడు, ప్రస్తుత కేంద్ర మంత్రి చిరంజీవి కుట్ర వల్లనే సిబిఐ తనపై కేసు పెట్టిందని ఆరోపిస్తున్నాడు దాసరి నారాయణరావు. సినీ పరిశ్రమలో వీరిద్దరి మధ్య తేడాలున్నాయి. చిరంజీవి ఆ కక్షను ఇట్లా తీర్చుకొంటున్నాడన్నది దాసరి అనుమానం. ఇది ఎంత అసంబద్ధమైనదో చెప్పనవసరం లేదు. చిరంజీవి వంటి జూనియర్ మంత్రులకు సిబిఐని ప్రభావితం చేసే అవకాశం వుండదు. అందులోనూ ఈ కేసుకు మూలం కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ వినోద్ రాయ్ ఇచ్చిన నివేదిక. సుప్రింకోర్టు దాన్ని పర్యవేక్షిస్తున్నది. సాక్షాత్తు ప్రధానమంత్రి కూడా ఆ వలలో చిక్కుకొనే ప్రమాదం కన్పిస్తున్నది. దాసరికి ఈ నిజం తెలియకుండా పోలేదు. కానీ ఏదో ఒక రాజకీయ నెపం పెట్టి తన ప్రతిష్టను కాపాడుకొనే విఫల ప్రయత్నం చేస్తున్నాడు, అంతే.

## టిడిపి స్వస్తివాచకం

16వ పేజీ కొరవ

పెరగవచ్చునన్నది అంచనా. తెలంగాణ ప్రాంతంలో ఈ ప్రభావం కొంచెం అధికంగానే వుండబోతున్నది. తెలంగాణలో ఈసారి రాజకీయాలన్నీ పక్కనపెట్టి ప్రత్యేక రాష్ట్రానికి మాత్రం ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత లభిస్తుందన్నది నిజం. ఇప్పటివరకు తెలంగాణ వాదానికి టిఆర్ఎస్ ఒక సంకేతంగా వున్నది. అయితే ఆ పార్టీ అధినేత కెసిఆర్ మీద తెలంగాణ వాదులలోనే అసంతృప్తి ప్రబలుతున్నది. ఆయన ఉద్యమం కోసం కాక, తన కుటుంబం కోసం పని చేస్తున్నాడన్న భావన అందరిలో వుంది. ఆయన అహంకారాన్నిభరించడం తెలంగాణ వాదులకు వీలు కావడం లేదు. అందువల్లనే ఆయనే ర్పాటు చేసిన జెఎసి కూడా దూరం దూరంగా మసలుకొంటున్నది. ఈ నేపథ్యంలో తెలంగాణవాదుల దృష్టి బిజెపి మీద ప్రసరిస్తున్నది. తాము కేంద్రంలో అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రం ఇస్తామని బిజెపి ఇప్పటికే ప్రకటించింది. సుష్మాస్వరాజ్ వంటి అగ్రనేతలు కూడా ఆ వాగ్దానాన్ని పదే పదే వల్లిస్తున్నారు. అందువల్ల తెలంగాణ ప్రాంతంలో టిఆర్ఎస్‌తో సమానంగా బిజెపి కూడా బలం పుంజుకొంటున్నది.

ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ బిజెపితో జత కడితే అధికారానికి రావడం సులువు అవుతుందన్నది ఆ పార్టీ నేతల ఆశ. అందువల్లనే వారు చంద్రబాబు మీద గట్టిగా ఒత్తిడి తెచ్చారు. ఇంత కాలం వారిని సున్నితంగా వారిస్తూ వచ్చాడు చంద్రబాబు. గతంలో బిజెపితో పెట్టుకొన్న పొత్తు వల్ల మైనార్టీలు దూరమై పోయారని, అందువల్ల తొందరపడి ఏ నిర్ణయం తీసుకోవడం జరగదని చెప్తూ వచ్చాడు. ఇప్పుడు తాజాగా నరేంద్రమోడిని బిజెపి భవిష్యత్తు ప్రధాని అభ్యర్థిగా ప్రకటించడంతో ఆయనలోని వూగిసలాట తొలగిపోయింది. నరేంద్ర మోడి గుజరాత్ అల్లర్లకు కారకుడని, ఆయన్ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని గతంలో తెలుగుదేశం పార్టీ ఆందోళన చేసింది. ఇప్పుడు బిజెపికి ఆయనే ప్రధాని అభ్యర్థి అయ్యాడు. ఇప్పుడు బిజెపితో పొత్తు అంటే, మోడితో సహచర్యమే అవుతుంది. దానివల్ల మైనార్టీలలోనే కాకుండా ఇతర వర్గాల ప్రజలలోనూ మన పట్ల అసహ్యం ఏర్పడే ప్రమాదం వుంది కాబట్టి ఇక ముందు బిజెపితో పొత్తు అనే అంశాన్ని తన వద్ద ప్రస్తావించవద్దని గట్టిగా తేల్చి చెప్పేశాడు చంద్రబాబు.

ఈ పరిణామం తెలుగుదేశంలోని చాలా మంది నేతలకు ఆశాభంగం కల్గిస్తున్నది. మరీ ముఖ్యంగా తెలంగాణ నేతలు ఢీలాపడి పోతున్నారు. టిఆర్ఎస్ ఉధృతిని ఎదుర్కొని గట్టెక్కడానికి బిజెపి ఆసరా ఎంతగానో ఉపకరిస్తుందని అంచనా వేసుకొన్నారు వారు.

## నెల్లూరుముచ్చట్లు

3వ పేజీ కొరవ

### చంద్రబాబు సమీక్ష!

జిల్లా తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలతో 9వ తేది హైదరాబాద్‌లో ఆ పార్టీ సర్వాధినేత నారా చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. నేతలను స్థానిక ఎన్నికలకు సమాయత్తం కమ్మన్నారు. పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులతోపాటు అందరూ ఐక్యంగా కృషి చేయాలన్నారు. ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం ద్వారా పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వ తప్పిదాలు ప్రజలకు తెలియ చేయమన్నారు. ఈ సమావేశంలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, బీద రవిచంద్ర, ఎమ్మెల్యేలు పరసా రత్నం, బల్లి దుర్గాప్రసాద్, బీద మస్తాన్ రావు, కురుగొండ్ల రామకృష్ణ, పార్టీ జిల్లా కార్యదర్శి ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, మాజీ మంత్రి రమేష్‌రెడ్డి, బొల్లినేని రామారావు, వేనాటి రామచంద్రారెడ్డి, గుటూరు కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

### విజయ లేబొరేటరి 28వ వార్షికోత్సవం!

నెల్లూరు విజయమహల్ గేటు వద్ద నున్న విజయ లేబొరేటరి 28వ వార్షికోత్సవం జరుపుకొంటోంది. ఈ సందర్భంగా రోగ నిర్ధారణ పరీక్షలపై 20 శాతం, అధిక బరువు లావు తగ్గింపు చికిత్సపై 20 నుంచి 50 శాతం వరకు తగ్గింపునివ్వనున్నారు. స్థూలకాయులకు ఇస్తున్న ఉచిత కౌన్సిలింగ్‌ను కూడా వినియోగించుకోవాలని లేబొరేటరి నిర్వాహకుడు డాక్టర్ పెంచలరెడ్డి కోరుతున్నారు.

### మార్కెట్‌లో మోసం మరోసారి బట్టబయలు!

నెల్లూరు ఎసి సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్, డైకస్ రోడ్డులోని చేపల మార్కెట్‌లో మోసాలకు అంతే లేకుండా పోతుంది. గతవారం ఎసి కూరగాయల మార్కెట్ తనిఖీకి వెళ్లిన తూనికలు, కొలతల శాఖాధికారులపై వ్యాపారులు తిరగబడే యత్నం చేశారు. 9వ తేది డైకస్‌రోడ్డులోని సందాని బాష జలపుష్ప భవన్‌లో చేపలు, రొయ్యలమ్మే వారు చేస్తుండిన మోసాలను తూనికలు కొలతల శాఖ ఇన్స్‌పెక్టర్లు మల్లేశ్వరరావు, లిల్లీ బట్టబయలు చేశారు. ఎలక్ట్రానిక్ తక్కెడలో సైతం కిలోకు 150 గ్రాముల తూకం తక్కువ వచ్చేట్లుగా చేపలమ్మే వాళ్లు ఏర్పాటు చేసుకొని ఉండడం చూసి వారిపై కేసు నమోదు చేశారు. ప్రతి రోజూ ఓపిక చేసుకొని తనిఖీలు చేస్తే గానీ ఈ మార్కెట్‌లలో దొంగ వ్యాపారాలు చేసే వాళ్లు దారికిరారు.

### విజయేశ్వరి దేవికి అవార్డు!

పెంచలకోనలోని మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమ వ్యవస్థాపకురాలు శ్రీ విజయేశ్వరి దేవికి ఉమన్ ఆఫ్ ది ఇయర్ – 2013 అవార్డుకు అమెరికాలోని సంవేదన ఫౌండేషన్ వారు ఎంపికచేసి 5వ తేది అక్కడే అందించారు. ఇలినాయిస్ రాష్ట్ర లెఫ్టెనెంట్ గవర్నర్ షీలా జైమన్ చేతులమీదుగా ఈ అవార్డును ప్రపంచ మానవాళికి నిస్వార్థ సేవలందించినందుకుగాను విజయేశ్వరి దేవికి ఇచ్చారు.

### జయభారత్ హాస్పిటల్‌కు విరాళం!

రెండవ ప్రపంచ యుద్ధంలో శత్రుదేశాలతో పోరాడి చివరగా తన స్నేహితుని కాపాడడం కోసం ప్రాణాన్ని త్యాగం చేసి అమరవీరుడైన బుచ్చిరెడ్డి పాళెం వాసి పైలెట్ దొడ్ల రంగారెడ్డి జ్ఞాపకార్థం ఆయన సోదరుడు దొడ్ల నారసింహారెడ్డి, వారి కుమార్తె శ్రీమతి పొన్నలూరు సునీల ఆమె భర్త సింహాద్రిరెడ్డి రెండు లక్షల రూపాయల విరాళాన్ని నెల్లూరులోని జయభారత్ హాస్పిటల్ నిర్వాహకులకు ఇటీవల అందించారు. జయభారత్ హాస్పిటల్ పేదలకు చేస్తున్న సేవలకుగాను ఈ చిరు మొత్తాన్ని ప్రస్తుతానికి ఇస్తున్నామని భవిష్యత్తులో మరింత ఎక్కువ మొత్తం ఇస్తామని నారసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్ల కుటుంబీకులు హైమావతమ్మ, కోదండ రామిరెడ్డి, రుక్మిణి, హరిణి, హాస్పిటల్ ట్రస్టీ గుర్రం సుధాకర్‌రావు, మేనేజర్ గురుప్రసాద్, కోడూరు సత్యం తదితరులు పాల్గొన్నారు.

### ఆనం వెంకటరెడ్డి వారసులం!

స్వర్గీయ ఆనం వెంకటరెడ్డి వర్ధంతి సందర్భంగా నెల్లూరు ఎసి సెంటర్, విఆర్‌సి సెంటర్లలో వెలసిన 'ఆనం వెంకటరెడ్డి కుటుంబ వారసులం' ఫ్లెక్సీలు నగరంలో చర్చకు దారితీశాయి. ఇప్పటి వరకు ఆనం కుటుంబీకులు స్వర్గీయ ఎసి సుబ్బారెడ్డి వారసులుగానే చెప్పుకొనేవారు. ఫ్లెక్సీలలో కనపడ్డ కొత్త నినాదంపై తిరకాసు అర్థంకాక చాలా మంది తలలు పట్టుకొంటున్నారు.

## జనవాణి

2వ పేజీ కొరవ

### కామాధికారులను కటకటాల్లో త్రోయాలి!

దేశంలో కన్నుమిన్ను కానని అఘాయిత్యాలు జరిగిపోతున్నాయి. అభిజాత్యము, అహంకారం, నిర్లక్ష్యం, అవినీతికి అంతులేకుండా పోతాంది. అవినీతి రాజకీయవాది, అవినీతి ఉద్యోగి వలన ఈ వ్యవస్థ నాశనమౌతుంది. మందు, మగువ, మనీలతో మన జగత్తు నడుస్తుంది. జీతానికి పదింతలు సంపాదన ఈ వ్యవస్థకు చేటు అయ్యింది. రిటైర్డ్ కాబోతున్న ఉద్యోగులకు కామము చిగురిస్తుంది. రాజకీయనేతల అండతో పెట్రేగిపోతున్న ముసలి మన్మధ అధికారులను మోకాళ్ల మీద నడిపించాలి. చెప్పులు, చీపుర్లు రెడీ చేసుకొని పెట్టాలి శుద్ద మహిళామతల్లులు.

వాస్తు రామచంద్ర నెల్లూరు

### జనార్దన్‌రెడ్డి గూర్చి వ్రాయండి!

మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డిగారు ఆరోగ్యం బాగోలేక సిమ్స్ హాస్పిటల్ స్ట్రోక్ యూనిట్‌లో చేరినట్లు అప్పుడప్పుడు హైదరాబాద్ నుంచి మెయిన్ పేపర్లలో న్యూస్ వస్తుంది. ఇంతకీ జనార్దన్‌రెడ్డి గారిని పట్టి పీడిస్తున్న అనారోగ్యమేమిటి? ఆయన ఎప్పటికి కోలుకుంటారన్న దానిపై 'జమీన్‌రైతు'లో సవివర వార్త వ్రాయమనవి.

టి.కోటేశ్వరరావు కోవూరు

## పదరంగం -71

నిర్వహణ : బాబాజీ

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | ■ | 3 | | | 4 | ■ | 5 |
| | ■ | 6 | | | ■ | ■ | 7 | 8 | |
| 9 | 10 | | ■ | 11 | 12 | 13 | ■ | 14 | |
| 15 | | ■ | 16 | | | | ■ | 17 | |
| ■ | 18 | 19 | ■ | ■ | 20 | | 21 | ■ | |
| 22 | ■ | 23 | 24 | 25 | ■ | ■ | 26 | 27 | |
| 28 | | ■ | 29 | | | ■ | ■ | | ■ |
| | ■ | 30 | | | ■ | 31 | 32 | | 33 |
| ■ | 34 | | ■ | 35 | 36 | | | ■ | |
| 37 | | | | ■ | 38 | | ■ | 39 | |

**అడ్డం**

1. అత్యాశ (3)
3. మనసులో కల్గిన బుద్ధి (4)
6. తెలుగు జనరేషన్ (3)
7. గతించిన కాలం (3)
9. శబ్దము (3)
11. నవమి తర్వాత? (3)
14. అటునుంచి తెలుగు రూం(2)
15. అటునుంచి ఎముకల జాయింట్ (2)
16. కాముకత్వం కలవాడు (4)
17. ఆయన బికారి 2,6 అక్షరాలు (2)
18. వృశ్చికము అటునుంచే (2)
20. తడబడిన తనివి (3)
23. ఏడు అడ్డం (3)
26. తెలుగు డ్రీమ్స్ (3)
28. కొమ్మ, బ్రాంచి (2)
29. వినాయకునికి ఇష్టమైన గడ్డి (3)
30. అటునుంచి కపోతం (3)
31. మురికి (4)
34. దుర్వాసన (2)
35. అటునుంచే తెలుగు బుక్స్ (4)
37. అటునుంచి ఆకారం కలిగి వుండడం (4)
38. అటునుంచి విత్తనాల పొత్తు (2)
39. తెలుగు టుమారో (2)

**నిలువు**

1. పేదరికంలో వున్న స్త్రీ (4)
2. వంద (3)
3. కాస్టరాయిల్, ఏరండ తైలం (4)
4. ఆభరణము (2)
5. కర్రతో చేయు వ్యాయామ విన్యాసాలు (6)
8. చవితికి ముందున్న తిథి (3)
10. వకల్తా పుచ్చుకున్న వాడు (3)
12. మహా జూదగాడు, పాండవుల, కౌరవుల మేనమామ (3)
13. శలభం, ఆకుపురుగు (3)
19. తాటి మొలక (2)
21. క్రింద నుంచి కవిత్వం వ్రాసేవాడు (2)
22. ఇరుకు కాదు (3)
24. తగాదా (3)
25. ముద్దుతో పాటిదే (4)
27. క్రింద నుంచి పెద్ద కథ (3)
30. క్రింద నుంచి సంసారం (3)
31. తల (3)
32. క్రింద నుంచి వ్యాఖ్యము (2)
33. క్రింద నుంచి పట్టణం (3)
34. శ్రేణి, తరగతి క్రింద నుంచి (2)
36. వాయసం (2)

**సమాధానాలు**

## పదరంగం -70

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1ని | రం | 2త | 3రం | ■ | 4కా | 5వే | 6రి | 7న | ది |
| శా | ■ | 8ను | భా | 9డు | ■ | 10లం | చా | లు | ■ |
| 11ని | 12రు | వు | ■ | 13రు | లే | పా | ■ | ■ | 14టి |
| ■ | చి | ■ | 15ఆ | న | ■ | 16ట | 17ము | 18కు | ■ |
| 19క్లో | ■ | 20రం | కా | ■ | 21క్లా | ■ | 22క్తి | శ | ■ |
| 23ప | 24ర | వ | శం | ■ | 25స | 26దా | ■ | 27లం | 28శూ |
| 29ము | పా | ■ | ■ | 30అ | మె | రి | 31కా | ■ | రు |
| ■ | ■ | 32క | ళా | వ | రు | ■ | 33లు | 34కా | డు |
| 35క | ర | చు | ■ | 36త | పు | 37ల | ■ | ను | ■ |
| పి | ■ | 38డు | వు | ల | ■ | 39త | ర | క | లు |

● అరవై ముగ్గురు నయనార్ల

# స్తుత్యభిషేక ప్రియుడు భవుడు, శివుడు!

స్థాణువై లింగమై, సంచరుడై వాయువై, సకల చరాచర జీవజాల నివాసియై సర్వేశ్వరుడై, అగ్నియై జ్వాలాలింగమై, సహస్ర కిరణోద్భవమూర్తియై ప్రాక్దిశా సంస్తుత్యుడై, సంసూర్యుడై, కాశీ విశ్వనాథుడై, శ్రీశైలవాసుడై, బృహదీశ్వరుడై, అరుణాచలేశ్వరుడై, ఓంకార, వైద్యనాథ, మహాకాళేశ్వర, గోకర్ణ, భీమశంకరుడై, పశుపతినాథుడై, ముజ్జగముల మూలపుటమ్మ సమేతుడై, ధవుడై, భవుడై, ఉమాధవుడై, ఆర్తజన రక్షకుడై, బోళాశంకరుడై, సకల జగముల అణువు అణువున నిలచి, వెలసి తేజోరూపుడైన పరమేష్ఠి దివ్య స్వరూపము వర్ణింపగా ఆదిశంకరుడికే అలవికాలేదు. అరవై ముగ్గురు నయనార్లు అనయ, ఆడిపర్తర్, అప్పరర్, సుందరర్, తిరుజ్ఞాన సంబదార్‌లకే అంతుబట్ట లేదు. అంతటి కైలాసవిభుడు అంతుబట్టని వాడు నిజమే! అతను స్మశానమున పుర్రెలో ఆహారమును తింటూ అతి సామాన్యుడిగా కనిపిస్తాడు అదీ నిజమే!

ఈ తత్వమును శివతత్వమును వంట బట్టించుకున్నవాడు కాబట్టే డాక్టర్ ఆవుల రామచంద్రయ్య "ఓం నమఃశివాయ" వచనాల్ని రచింపగలిగాడు.

సంస్కృతాంధ్ర, ద్రవిడ, కర్ణాటక భాషల్లో ఎందరో మహానుభావులు శివతత్వాన్ని శబ్ద, చిత్ర, సారూప్యాలతో వర్ణించారు. పాల్కురికి సోమనాథుడు, మొల్ల, శ్రీనాథుడు, పోతన ఎందరని చెప్పను అందరూ అన్నివిధాలా శివనామస్మరణ చేసిన వారే! పోతన భగవత్ తత్వాన్ని "ఎవ్వనిచే జనించు పద్యంలో నిక్షిప్తం చేశాడు". ఆధ్యాత్మిక గురువు శిరిడీ సాయినాథుడు కూడా "అందరి మాలిక్ ఏక్" అన్నాడు.

డాక్టర్ ఆవుల రామచంద్రయ్య "ఓం నమఃశివాయ" వచన గ్రంథం సప్తవర్ణ సమున్నవీధితులతో, దేశ శివాలయ చిత్రపట విన్యాసాలతో, తాండవ శివుడి అద్భుత కళారూప చిత్రికతో హృదయాల్ని దోచుకొనే గ్రంథంలా వుంది. ఈ పుస్తకాన్ని దాచుకోవాలని అనిపిస్తుంది.

ఆవుల రామచంద్రయ్య చిత్తూరు జిల్లా పుంగనూరు వాస్తవ్యులు, శివనామ స్మరణతో జీవితాన్ని ధన్యం గావించుకున్న ఆవుల బసవయ్య, వేంకట సుబ్బమ్మల కుమారుడు. వృత్తి రీత్యా వైద్యుడు, ప్రవృత్తిరీత్యా కవి. ప్రస్తుతం కడపలో స్థిరపడ్డారు. ఇంతకు క్రితం 'ఓం నమో వెంకటేశాయ' గ్రంథాన్ని వెలువరించారు.

### పుస్తకసమీక్ష

**"ఓం నమఃశివాయ"**
(వచనాలు)

రచయిత : **డాక్టర్ ఆవుల రామచంద్రయ్య**
విశ్లేషకులు : **పాయసం సుబ్రహ్మణ్య మహర్షి**
వెల : **400/-** పేజీలు : **152**

**ప్రతులకు**
రచయిత, 4-419
నాగరాజుపేట, కడప - 516001.

వీరి స్వస్థలం పుంగనూరు కర్ణాటక సరిహద్దు. సహజంగానే కన్నడ ప్రభావం వుంటుంది. కర్ణాటక ప్రాంతంలో శివమతం విస్తృత ప్రాచుర్యాన్ని పొందింది. శివద్వైత సిద్ధాంతాలు ఈ ప్రాంతంలో ప్రచారంలో వున్నాయి. లింగధారణ చేసిన లింగాయుతులు కూడా ఆ ప్రాంతంలో ఎక్కువగానే వున్నారు. కర్ణాటక బిజ్జల మహారాజు మంత్రి బసవేశ్వరుడు శివభక్తుడు. ఇతడు శివరూపాన్ని అనేక రీతులలో స్తుతించినాడు. వాటిలో వచన ప్రక్రియ ఒకటి. ఆ పద్ధతిని తర్వాతి కాలంలో చాలా మంది అనుసరించారు.


ఈ గ్రంథ రచయిత కూడా భక్తి ప్రచారానికి సులువైన ఈ మార్గాన్నే అనుసరించాడు. శివ పురాణాంతర్గత అనేక గాథల్ని, తన భక్తి తత్వాన్ని సమ్మిళితంచేసి రచయిత నూటయేడు చిత్రపటాలనిస్తూ ఆయా శివ పుణ్యక్షేత్రాల ప్రాశస్త్యాన్ని తన హృదయావిర్భావ, భావగీతాలను ఉల్లేఖించాడు.

*"పార్వతియె ప్రకృతి, అదియె పానవట్టము*
*పానవట్టమే యోని పీఠము, అది శక్తి పీఠం*
*శివ శక్తుల ఏకరూపమే శివలింగం*
*శంభోశంకర, హరహర మహాదేవ"*

ఈ విధాన, నినాదాల, నినాద సృజన పద పదజాలమె రచయిత వచనాలు. ఈ వచనాలు సాదాసీదాగా వుంటాయి. తనేం చెప్పదలచుకొన్నాడో భేషజాలు లేకుండా స్పష్టంగా, సుస్పష్టంగా ఎకాఎకిన చెప్పాడు రచయిత. మొల్ల అన్నట్లు భక్తి ప్రధానం కానీ, ఇతరత్రా కాదన్నట్లు పదాడంబరాల సంగతి పట్టించుకోలేదు రచయిత.

నూట యేడు వచనాలు, అరవై నాలుగు వివిధ శివస్వరూపాలు పుస్తకంలో వున్నాయి. అఘోరాస్త్రమూర్తి, అశ్వారూఢమూర్తి, భిక్షాటనామూర్తి వంటి అరవై నాలుగు అపురూప శివరూప చిత్రాలు సేకరించి ప్రచురించడం రచయిత కృషికి నిదర్శనం. ఈ అపురూప చిత్రాలు ఒక చోట, ఒక పుష్పగుచ్ఛంలా వుండటం వల్ల పాఠకులు రూపవైచిత్రులను దర్శించి విశ్లేషించుకొనే అవకాశం లభిస్తుంది.

రామేశ్వరం నుంచి నేపాల్ వరకు గల శివక్షేత్రాలను గురించి, వాటి స్థల పురాణ, చరిత్రను గురించి తెలుసుకొనే అవకాశం ఈ పుస్తకం ద్వారా కల్పించారు శ్రీరామచంద్రయ్య. ఆధ్యాత్మికవాదులు దాచుకోవలసిన పుస్తకమిది.



రైతు లోకం

# భూసార పరీక్ష తర్వాతే పంట వేసుకోవాలి!

భూసార పరీక్షలు జరిపించుకొని, అందుకు అనుగుణంగా ఖరీఫ్ మరియు రబీ పంటలు వేసుకొంటే మంచి ఫలితాలు పొందవచ్చు. భూసార పరీక్ష చేయకుండా విచక్షణా రహితంగా రసాయన ఎరువులు వాడటం వల్ల నేల భౌతిక లక్షణాలు క్షీణించి వేసిన ఎరువుల వినియోగ సామర్థ్యం తగ్గి, దిగుబడుల్లో తగ్గుదల కనిపిస్తుంది. నేలలోని పోషకాల సమతుల్యం దెబ్బతిని సూక్ష్మధాతు లోపాలు ఏర్పడతాయి. నేలలో సారం తగ్గిపోయి చౌడు, ఇతర సమస్యలు వస్తాయి. నేల లక్షణాలు, నేల సారం, నేలలోని లోపాలు తెలుసుకొని దానికి అనుగుణంగా యాజమాన్య పద్ధతులు చేపట్టాలి.

### మట్టి నమూనా సేకరణ

వేర్లు పైపైన వుండే వరి, జొన్న, మొక్కజొన్న, వేరుశనగ పంటలకు 6 అంగుళాల

**డాక్టర్ కె.పుల్లంరాజు**
కోఆర్డినేటర్,
ఏరువాక (డాట్ సెంటర్), నెల్లూరు.


లోతులో నమూనాలు సేకరించాలి. వేర్లు లోతుగా వెళ్ళే ప్రత్తి, చెరకు లాంటి పంటలకు 12-18 అంగుళాలు లోతులో మట్టి నమూనాలు సేకరించాలి. పొలంలో పంటలు లేని సమయంలో నమూనాలు సేకరించాలి. నేలపై వున్న చెత్తా చెదారాన్ని ఏరివేసి వేసే పంటను బట్టి "వి" ఆకారంలో గుంతను త్రవ్వి అంచుల వెంట ఒక అంగుళం మందాన 8-10 చోట్ల నమూనాలను సేకరించాలి. మట్టి తడిగా వుంటే నీడలో ఆరబెట్టాలి. గడ్డలను నలగ్గొట్టాలి. సేకరించిన మట్టిన ప్లాస్టిక్ షీటుపై పొరగా వేసి, చదును చేసి 4 సమ భాగాలుగా విభజించి, ఎదురెదురుగా వున్న భాగాలను తీసేయాలి. మిగిలిన దానిలో పావు కిలో మట్టిన ఒక ప్లాస్టిక్ లేదా గుడ్డ సంచిలో వేసి, భూసార పరీక్షా కేంద్రానికి పంపాలి. పరీక్ష ఫలితాలు వచ్చాక, ఎంత అవసరమో అంతే ఎరువు వేయాలి.

Regn.No. : RN 1156 / 57 J/Nellore/008/12-14

# బిజెపితో పొత్తుకు టిడిపి స్వస్తివాచకం!

రేపటి ఎన్నికలలో బిజెపితో పొత్తు పెట్టుకోవాలని తన స్వంత పార్టీ నుంచి వస్తున్న ఒత్తిళ్లకు స్వస్తి వాచకం పలికాడు చంద్ర బాబు నాయుడు. నరేంద్ర మోడి ప్రభంజనం రేపటి ఎన్నికలలో ఝంఝూ మారుతంగా వీస్తుందన్న అంచనాల నేపథ్యంలో టిడిపి ఉపాధ్యక్షుడు పెద్ది రెడ్డి మొదటగా ఈ ప్రస్తావన తెచ్చాడు. పాదయాత్రలో వుండిన బాబు వద్దకు వెళ్లి మరీ బిజెపితో పొత్తు అంశాన్ని ప్రతిపాదించాడు. ఆ తర్వాత పార్టీలోని చాలామంది నేతలు దీనికి మద్దతు పలికారు. రేపు జరగబో యేది త్రిముఖ చతుర్ముఖ పోటీలు కాబట్టి కొన్ని నియోజక వర్గాలలో రెండు మూడు వేల ఓట్లు కూడా ఫలితాన్ని తారుమారు చేసే అవకాశం వుందన్నది నిజం. ఆ కొన్ని సీట్లు అధికారంలోకి ఎవరు వస్తారో నిర్ణయిం చినా ఆశ్చర్యం లేదు. బిజెపికి సాధారణంగా సగం స్థానాలలో కొద్దో గొప్పో ఓట్లు వున్నాయి. ఇప్పుడు కొత్తగా నరేంద్ర మోడి గాలి తోలు తున్నది. పట్టణ ప్రాంతాలలోని మధ్యతరగతి ఓటర్లలో ఈ మొగ్గ కన్పడుతున్నది. నరేంద్ర మోడిలో వారు ఒక పరిపాలనా దక్షుడిని చూస్తున్నారు. అటువంటి వాడు దేశ ప్రధాని అయితే దేశం బాగు పడుతుందనే ప్రచారం జోరుగా నడుస్తున్నది. ఈ మార్పు వల్ల పట్టణ ప్రాంతాలలోని నియోజకవర్గాలలో బిజెపి ఓట్ల సంఖ్య గణనీయంగా

కొరవ 14వ పేజీలో




DR. BEZAWADA GOPALA REDDY WOMEN'S ACADEMY
(A Degree college for women. Affiliated to V.S. University. - English Medium only)
Sri Kasturidevi Vidyalayam Campus, Dargamitta, Nellore - 524 003.
Ph : 0861 - 2326461, 0861 - 2321270, Cell : 93471 01780.

MARCH/APRIL 2013 DEGREE RESULTS

| III Year | | III BSc | | III BCom | |
|---|---|---|---|---|---|
| No. of Candidates Appeared | 33 | No. of Candidates Appeared | 20 | No. of Candidates Appeared | 13 |
| No. of Candidates Passed | 30 | No. of Candidates Passed | 17 | No. of Candidates Passed | 13 |
| Pass Percentage | 91% | Pass Percentage | 85% | Pass Percentage | 100% |
| **II Year** | | **II BSc** | | **II BCom** | |
| No. of Candidates Appeared | 30 | No. of Candidates Appeared | 14 | No. of Candidates Appeared | 16 |
| No. of Candidates Passed | 25 | No. of Candidates Passed | 12 | No. of Candidates Passed | 13 |
| Pass Percentage | 83% | Pass Percentage | 86% | Pass Percentage | 81% |
| **I Year** | | **I BSc (Maths)** | | **I BSc (Bio -Tech)** | |
| No. of Candidates Appeared | 33 | No. of Candidates Appeared | 15 | No. of Candidates Appeared | 9 |
| No. of Candidates Passed | 31 | No. of Candidates Passed | 14 | No. of Candidates Passed | 8 |
| Pass Percentage | 94% | Pass Percentage | 93% | Pass Percentage | 89% |

| I BCom | |
|---|---|
| No. of Candidates Appeared | 9 |
| No. of Candidates Passed | 9 |
| Pass Percentage | 100% |

| TOTAL | |
|---|---|
| No. of Candidates Appeared | 96 |
| No. of Candidates Passed | 86 |
| Pass Percentage | 90% |

A NUMERO UNO :
- An Exclusive Private Women's College with an alluring ambience
- A most sought after destination for women's education
- An opportunity to secure merit scholarships
- A safe place for women students
- Training Technical & Soft Skills required by industry
- Training for Campus Placement Mission(CPM) by JKC
- An institution where skills latent are honed to full potential
- A rotaract club to promote leadership dynamics.

COURSES OF STUDY
1. Maths - Physics - Computer Science
2. Maths - Statistics - Computer Science
3. Bio-Technology - Zoology - Chemistry
4. Bio-Technology - Chemistry - Computer Applications
5. B.Com Computer Applications

DR.B.G.R BECKONS TO A WORLD OF ACADEMIC EXCELLENCE

Secretary & Correspondent
SRI J.V.REDDY

YOUR DREAM DESTINATION : Sri Kasturidevi Vidyalayam Campus, Nellore-3


Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore. E-mail : jaminryot@yahoo.com